Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

J.H.Kumar
HANUMAN Digitals
97043 78777,96421 56560
hanumandigitalsvizag@gmail.com
#48-7-46, First Floor, Flower Market,
Srinagar, Ramatalkies Down, VSP - 16
One Stop Solution for your Printing needs....

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 148 విశాఖపట్నం, 21 మార్చి 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఎన్నికల నిర్వహణపై ప్రధాన కార్యదర్శి విస్తృత సమీక్ష



**అమరావతి:** రానున్నసాధారణ మరియు అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛగా శాంతి యుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల సన్నాహక ఏర్పాట్లపై బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో డిజిపి కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాలతో కలిసి సిఎస్ సమీక్షించారు.ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ, ఐటి, స్వీప్, శాంతి భద్రతలు,కమ్యునికేషన్ ప్లాన్, కంప్లైంట్ రిడ్రస్సల్,ఓటరు హెల్ప్ లైన్, పోలింగ్ కేంద్రాల్లో ఉండాల్సిన కనీసం సౌకర్యాలు వంటి అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు పూర్తి స్వేచ్ఛాయుతంగా,నిష్పక్ష పాతంగా శాంతి యుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన పునరుద్ఘాటించారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 46వేల 165 పోలింగ్ కేంద్రాలుండగా వాటిలో కనీసం 50 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సౌకర్యాన్ని కల్పించడం జరుగు తుందని తెలిపారు.వెబ్ కాస్టింగ్ ఉన్న పోలింగ్ కేంద్రాలను నేరుగా కేంద్ర ఎన్నికల సంఘం, మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం కంట్రోల్ రూమ్లతో అనుసంధానమై పోలింగ్ సరళిని నిరంతరం మానిటర్ చేయడం జరుగుతుదంని సిఎస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు.

జనవరి నుండి ఇప్పటి వరకూ 176 కోట్ల రూ.లు విలువైన వస్తువులు (మిగతా 2లో)

## 'పుత్ర ప్రేమలే పార్టీల చీలికకు కారణం'



దిల్లీ: శివసేన, ఎన్సీపీ పార్టీల్లో చీలికలకు తాము కారణం కాదని భాజపా అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. 'న్యూస్ 18' ఆధ్వర్యంలోని రైజింగ్ భారత్ సమ్మిట్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'పార్టీలను చీలుస్తున్నారని మాపై ఆరోపణలు చేసేవారు ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఉద్ధవ్ ఠాక్రేకు ఉన్న 'పుత్ర ప్రేమ్'(కుమారుడిపై ప్రేమ).. శివసేన రెండు వర్గాలుగా విడిపోవడానికి కారణమైంది. ఏక్నాథ్ శిందే అర్హతకు తగ్గట్టుగా బాధ్యతలు ఇచ్చి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేదే కాదు. ఇక ఎన్సీపీ విషయానికి వస్తే.. శరద్ పవార్ 'పుత్రి ప్రేమ్'(కూతురిపై ప్రేమ) దానిని చీల్చింది. అజిత్ పవార్కు సముచిత గౌరవం దక్కితే.. ఆయన బయటకు వచ్చేవారే కాదు' అని అమిత్ షా విశ్లేషించారు.

2019 అసెంబ్లీ (మిగతా 2లో)

## టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతు ప్రకటించిన జయప్రకాశ్ నారాయణ

లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. ఏపీ ఎన్నికల్లో తాము ఎన్డీయే కూటమివైపేనని అన్నారు. ఏపీలో కొనసాగుతున్న అరాచక పాలనను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్యవాదులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో కులాల మధ్య పోరాటం జరుగుతోందని... రెడ్డి సామాజిక వర్గం వైసీపీ వైపు ఉంటే... కమ్మ, కాపులు ప్రతిపక్ష పార్టీల వైపు ఉన్నారని జేపీ విశ్లేషించారు. సంక్షేమమే పాలన అనుకుని, ఇష్టం వచ్చినట్టు అప్పులు చేస్తే రాష్ట్రం దివాళా తీస్తుందని హెచ్చరించారు. అభివృద్ధి చేస్తేనే పాలన అని స్పష్టం చేశారు.

ఏపీ కంటే ఒడిశాలో నయమని, ఒడిశాలో రూ.26 వేల కోట్ల ఆదాయం ఉందని, ఎలాంటి ఆర్భాటాలకు పోకుండా అవసరం అనుకుంటేనే అప్పులు చేస్తారని జయప్రకాశ్ నారాయణ వెల్లడించారు. కానీ, ఏపీలో అలాంటి పరిస్థితి లేదని విచారం వ్యక్తం చేశారు.

ఏపీలో రాజకీయ పరిస్థితులు ఇంతలా దిగజారడం బాధాకరమని అన్నారు. అధికారంలో ఉన్న వ్యక్తులు నియంతలను తలపిస్తున్నారని, మద్దతుదారులకు పూలబాట వేస్తున్నారని, ప్రత్యర్థులకు ముళ్లబాటలు పరుస్తున్నారని జేపీ వ్యాఖ్యానించారు. ఓవైపు దోపిడీ చేస్తూ, మరో వైపు సంక్షేమ పాలన అందిస్తున్నామని చెప్పుకుంటున్నారని, ఇదేనా ప్రజాపాలన అంటే? అని ప్రశ్నించారు.

కొందరు క్లాస్ వార్ అంటున్నారని, ప్రజాస్వామ్యంలో అలాంటి భాష ప్రమాదకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. సంస్కరణల అమలు సాధ్యం కాదు అనే వారు అసమర్థుల కిందే లెక్క అని స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ ఈఏపీసెట్ 2024 పరీక్ష తేదీల్లో మార్పు..!



**కాకినాడ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో బీటెక్, బీఈ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీఈఏపీసెట్) 2024 పరీక్షకు మార్చి 12 నుంచి ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఏపీఈఏపీసెట్ పరీక్షలు మే 13 నుంచి మే 19వ వరకు నిర్వహించనున్నట్లు తొలుత ప్రకటించిన నోటిఫికేషన్లో జేఎన్టీయూ కాకినాడ పేర్కొంది. అయితే ఆంధ్రప్రదేశ్లో తాజాగా ప్రకటించిన ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం ఆ తేదీల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది.

దీంతో ఏపీఈఏపీసెట్ పరీక్షల షెడ్యూల్ మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ పరీక్షను వాయిదా వేసి మే 15 నుంచి నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అదే విధంగా ఇతర ప్రవేశ పరీక్షల షెడ్యూల్లోనూ మార్పులు చేయాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. అలాగే ఏపీ పీజీసెట్ 2024 పరీక్ష జూన్ 3వ తేదీ నుంచి ప్రారంభంకావల్సి ఉంది. అయితే జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంది. దీంతో ఈ పరీక్ష తేదీని కూడా మార్పు చేసి మరికొన్ని రోజులు ముందుకు వేయాలని భావిస్తోంది.

మార్చి 22తో ముగుస్తోన్న బీహెచ్ఎంసీటీ ఫీజు గడువు

తెలంగాణలోని శాతవాహన యూనివర్సిటీ పరిధిలో జరిగే బ్యాచిలర్ ఆఫ్ హోటల్ (మిగతా 2లో)

## మమ్మల్ని మళ్ళీ గెలిపించండి - ఉక్కును కాపాడుతాం! అమర్నాథ్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తేనే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపగలుగుతామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక నియోజకవర్గ వైసిపి అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ప్రైవేటీకరణను ఆపే శక్తి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ఉందని అమర్నాథ్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక వడ్లపూడిలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన ముఖ్య నేతల, పార్టీ శ్రేణుల సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు బిజెపి సిద్ధపడిందని అటువంటి పార్టీతో టిడిపి, జనసేన పార్టీలు చేతులు కలిపి ప్రైవేటీకరణ అంశాన్ని వైసీపీపై నెట్టాలని ప్రయత్నిస్తున్నాయని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఈ సందర్భంగా అమర్నాథ్ గుర్తు చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కు కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దాని నిలువరించ లేదంటే, తమ ప్రభుత్వం కార్మికులకు మద్దతు పలికినట్టే అని అమర్నాథ్ చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణకు మద్దతు పలుకుతున్న ద్రోహులను ప్రజలు గమనించి వారికి తగిన బుద్ధి చెప్పాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. బిజెపికి వైసిపికి మధ్య ఎటువంటి లాలూచీ లేదని,అంతర్గత స్నేహాలు కూడా లేవని అమర్నాథ్ స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరించవద్దని ప్రధాని మోదీతో చంద్రబాబు నాయుడు ఎందుకు నేరుగా చెప్పలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు.

వడ్లపూడి ప్రాంతంలో అనేక కులాలు, మతాలకు చెందినవారు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉన్నారని, గత ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వమని అభ్యర్థించగానే ఈ ప్రాంతం నుంచి భారీ మెజార్టీ అందించారని అమర్నాథ్ చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసి చూపిందని అందుకే ప్రజల వద్దకు వెళ్లి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని ఆయన చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు హేళన చేస్తున్నాయని డబ్బులు విచ్చలవిడిగా (మిగతా 2లో)

## ఉరుములు, మెరుపులతో ఏపీలో వర్షాలు




ఝార్ఖండ్ పరిసర ప్రాంతాలనుండి ఉపరితల ఆవర్తనం కొన సాగి ఒడిస్సామీదుగా ఉత్తర కోస్తా వరకు ద్రోణీ ఆవరించి ఉంది. వీటిప్రభావంతో కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని విశాఖలోని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు.

కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తర కోస్తా జిల్లాల్లోని ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. కాగా, శ్రీకాకుళం, విజయనగరం విశాఖ, అల్లూరి, మన్యం పార్వతీపురం జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లోనూ ఓ మోస్తరు వర్షాలు పడతాయన్నారు.

అదే విధంగా దక్షిణ కోస్తాలో తేలికపాటి వర్షం పడుతుందన్నారు. నిన్నటి నుంచి ఈ ఉదయం వరకు ఉత్తరాంధ్ర జిల్లాలోని కొన్నిచోట్ల భారీ వర్షాలు కూడా నమోద య్యాయి. విజయనగరం జిల్లా గరివిడిలో 13 సెంటీమీటర్లు,, అల్లూరి జిల్లాలో 7 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డ్ అయింది.

మిగిలిన కొన్ని ప్రాంతాల్లో నాలుగు నుంచి ఐదు సెంటీమీటర్ల వర్షం కురిసినట్టు విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ సునంద తెలిపారు. ఇదిలా ఉంటే విశాఖ, అనకాపల్లి, పాడేరు ఏజెన్సీలోనూ లో ఉదయం నుంచి వర్షం పడుతోంది. చాలా చోట్ల ఆకాశం మేఘావృతమై జల్లులు పడుతున్నాయి.

పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కులీలు, పశు-గొర్రెల కాపరులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని.. (మిగతా 2లో)

## డిఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్ కోసం పోస్టర్ విడుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వాల్టెయిర్ విశాఖపట్నంలోని వాల్టెయిర్ రైల్వే వాలీబాల్ గ్రౌండ్లో 2024 మార్చి 21 నుండి 24 మార్చి వరకు డిఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహిస్తుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ & ప్రెసిడెంట్ ECoRSA సౌరభ్ ప్రసాద్ ఈ టోర్నమెంట్ పోస్టర్ను ఆగస్టులో శ్రీ మనోజ్ కుమార్ సాహూ, ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) సమక్షంలో విడుదల చేసారు శ్రీప్రవీణ్ భాటి, స్పోర్ట్స్ ఆఫీసర్/ E.Co.RSA జాయింట్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీ బి. అవినాష్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కోఆర్డినేషన్) ఎకె మోహరానా శ్రీరెడ్డి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మరియు ఇతర ECORSA సభ్యులు.

విశాఖపట్నంలోని వాల్తేరు స్పోర్ట్స్ కాంప్లెక్స్లో ఫ్లడ్లైట్ల వెలుతురులో పగలు, రాత్రి మ్యాచ్లు నిర్వహించనున్నారు. గ్రాండ్ టోర్నమెంట్లో మహిళలు మరియు పురుషుల విభాగంలో (మిగతా 2లో)

## అక్రమాలే ఆయనకు ఆఖరి అస్త్రం : చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు అధికార వైసీపీపై ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన వైసీపీని సాగనంపాలని, వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రజలు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. జనం నమ్మకం కోల్పోయిన జగన్, ఎన్నికల్లో చివరి అస్త్రంగా అక్రమాలనే నమ్ముకున్నారని విమర్శించారు. పూర్తిస్థాయిలో జనం మద్దతు కోల్పోయిన జగన్ ఏం చేసైనా సరే గెలవాలని తీర్మానించుకున్నాడని తెలిపారు.

వైసీపీ కుట్రలను అడ్డుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులతో వైసీపీ అక్రమాలకు చెక్ పెట్టాలని స్పష్టం చేశారు. 5 ఏళ్ల తన పాలనపై సీఎం జగన్ కు నమ్మకం లేదని చంద్రబాబు అన్నారు.

ఎన్నికల నిబంధనలు సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డబ్బు పంపిణీ, ఓటర్లను ప్రలోభ పెట్టడం, ప్రభుత్వ ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయించడం, ప్రత్యర్థి పార్టీలపై తప్పుడు ప్రచారం చేయడం వంటి వివిధ కోడ్ ఉల్లంఘనలపై సీ విజిల్ అనే యాప్ ద్వారా ప్రజలే నేరుగా ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి తప్పును సీ విజిల్ యాప్ ద్వారా అత్యంత సులభంగా ఈసీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని అన్నారు. తద్వారా ప్రజలు కూడా పారదర్శక ఎన్నికల నిర్వహణకు తమ వంతుగా కృషి చేసినట్లు అవుతుందన్నారు.

పౌరులు నేరుగా సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే ఈసీ వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని... ఈ కారణంగా వెంటనే ఈ యాప్ ను ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిబంధనల అమలు విషయంలో టెక్నాలజీని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

అధికార పార్టీ అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఇప్పటికే టీడీపీ, బీజేపీ, జనసేన పోరాటం చేస్తున్నాయని... ఈ పోరాటంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నదే తమ అభిమతమని అన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటే ఎన్నికల్లో అక్రమాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు.

**యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి**

ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తరువాత కూడా కొత్తగా ఓట్లు నమోదు చేసుకునే అవకాశం ఉందని... దీన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. జగన్ రివర్స్ పాలనలో ఎక్కువ నష్టపోయింది యువతేనని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

ఓట్ల నమోదుకు ఏప్రిల్ 15 వరకు అవకాశం ఉందని, అర్హులైన యువత ఓట్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తమ భవిష్యత్తు కోసం యువత (మిగతా 2లో)

## గోవింద నామ స్మరణతో మార్మోగిన ఉపమాక వెంకన్న ఆలయం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం గోవింద నామస్మరణతో మారు మోగింది ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు బుధవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా భక్తులు తెల్ల వారుజాము న 2గంటల నుండి స్వామిని దర్శించుకున్నారు ఆలయం ఎవరు లను భక్తులు తనువుతీరా దర్శించుకున్నారు. భూదేవి శ్రీదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా అర్చకులు ఏర్పాట్లు ఘనంగా పూర్తి చేశారు. పోలీసులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా భక్తులను లైన్లో క్రమ పద్ధతిలో పంపారు స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు మజ్జిగ కేంద్రాలు అల్పాహారం ఏర్పాటు చేసి దేవునికి సేవ చేసుకు న్నారు. హేటిరో యాజమాన్యం వారు స్వామి కు నైవేద్యం పూజలు కు సామాన్లు అందజేశారు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు వీసం రామకృష్ణ కొప్పిశెట్టి వెంకటేష్ కొప్పిశెట్టి బుజ్జి జనసేన నాయకులు బిజెపి నాయకులు అధికారులు ఎస్పీ మురళీకృష్ణ డిఎస్పి సిఐ లు అప్పలరాజు అప్పన్న తదితరులు విధులు నిర్వహిస్తూ దర్శనం చేసుకున్నారు. రాత్రి 10గంటలకు కళ్యాణం నకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అర్చకులు వరప్రసాద్ ఆచార్యులు కృష్ణమాచార్యులు శేషచార్యులు పత్రికా విలేకరుల కు తెలిపారు.

## ఎంజీ మోటార్స్ నూతన వ్యాపార ప్రణాళిక




ముంబై, (విశాఖ సమాచారమ్): ఎస్ఎఐసి మోటార్, సుమారుగా US$ 110 బిలియన్ల వార్షిక టర్నోవర్ మరియు 100 దేశాలకు పైగా కార్యకలాపాలను కలిగి ఉన్న ప్రఖ్యాత గ్లోబల్ ఫార్చ్యూన్ 500 సంస్థ, US$ 23 బిలియన్ల జెఎస్‌డబ్ల్యూ గ్రూప్తో పాటు, బి2బి మరియు బి2సి రంగాలలో విభిన్న ప్రయోజనాలతో భారతదేశపు అగ్రగామి సంస్థ. వారి తాజా వ్యూహాత్మక సహకారం కోసం " జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా) వ్యాపార వ్యూహాన్ని ఆవిష్కరించారు. ఈ జాయింట్ వెంచర్ భారతదేశం యొక్క వేగంగా రూపాంతరం చెందుతున్న ఆటోమోటివ్ ల్యాండ్స్కేప్లో అభివృద్ధి చెందుతున్న సమృద్ధిగా ఉన్న అవకాశాలను ప్రభావితం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా తన వ్యాపార ప్రయత్నాలలో అత్యాధునిక ఆవిష్కరణలను ఏకీకృతం చేయడం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, తయారీ సామర్థ్యాలను మెరుగుపరచడం, గణనీయమైన ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడం మరియు కస్టమర్ సంతృప్తిపై బలమైన ప్రాధాన్యతతో తెలివైన మరియు స్థిరమైన ఉత్పత్తులను అందించడం కోసం అంకితం చేయబడింది. సంస్థ యొక్క వ్యాపార రోడ్ మ్యాప్ విస్తృతమైన స్థానికీకరణ ప్రయత్నాలకు మరియు దేశవ్యాప్తంగా స్థితిస్థాపకమైన ఆటోమోటివ్ పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తుంది.

భారతదేశంలో భారీ-స్థాయి తయారీలో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ యొక్క విస్తృతమైన అనుభవంతో ఎస్ఎఐసి మోటార్ యొక్క ఆటోమోటివ్ నైపుణ్యం మరియు సాంకేతిక నైపుణ్యాన్ని కలపడం జాయింట్ వెంచర్ యొక్క బలం. జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా అత్యాధునిక సాంకేతికతలు మరియు ఆధునిక చలనశీలత పరిష్కారాలను పరిచయం చేయడానికి జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ యొక్క పర్యావరణ వ్యవస్థలో సినర్జీలను ఉపయోగిస్తుంది.

గురువారం 21-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
ఫాల్గుణమాసం

తిథి : శు. ద్వాదశి తె. 05.23
నక్షత్రం : ఆశ్లేష రా. 02.22
వర్జ్యం : ప. 02.12 ల 03.56

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

## సాంప్రదాయ పశు వైద్య చికిత్సపై బిసిటీ-కెవికె లో శిక్షణ



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): సాంప్రదాయ పశు వైద్య విధానంపై విస్తరణ కార్యకర్తలకు బుధవారం నాడు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు బిసిటీ-కె వి కే పశు వైద్య శాస్త్రవేత్త డాక్టర్ విజయ రాజ్ఞి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె సాంప్రదాయ పశు వైద్య చికిత్స గురించి, యాంటీబయోటిక్స్ రేసిస్టెన్స్ గురించి వివరించారు.అదే విధంగా పశువైద్యుని సలహా లేకుండా ఆంటీ బయోటెక్ వాడకూడదు అని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో అచ్చుతాపురం, మునగపాక,రాంబిల్లి, యలమంచిలి, ఎస్.రాయవరం, నక్కపల్లి, నాతవరం పాయకరావుపేట మండలాలకు చెందిన పశువైద్య శాఖకు సంబందించిన అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్స్, పారా వెటనరీ సిబ్బంది, బిసిటి- కేవికే ముఖ్య కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, భూసార శాస్త్రవేత్త శ్రీహరి రావు, సస్యరక్షణ శాస్త్రవేత్త నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జంతికల బామ్మతో జగడం

స్వామినాధన్(పరమాచార్య వారి పూర్వ నామం)ఇంటికి సమీపంలో జంతికలు అమ్మే బామ్మ ఉండేది.

ప్రతిరోజూ స్వామి నాధన్ అతని స్నేహితులతో కలసి జంతికల బామ్మ ఇంటికి వెళ్లి డబ్బులు చెల్లించి జంతికలు తిని ఇళ్లకు వెళ్లేవారు. స్వామి నాధన్ తన స్నేహితులను బామ్మ దగ్గరే జంతికలు తినమని ప్రోత్సహించే వాడు. ఒకరోజు స్వామి నాధన్ బామ్మతో... "బామ్మా! రోజూ నేను, నా స్నేహితులకు నీ దగ్గరే జంతికలు కొనుక్కోమని చెప్తున్నాను కదా"

బామ్మ "అవును. నీకు పుణ్యం వస్తుందిలే!"

స్వామి నాధన్ "అది కాదు బామ్మా. నా వల్లే వారు నీ దగ్గర కొంటున్నారు కదా."

బామ్మ... "అయితే ఏమంటావ్?"

స్వామి నాధన్ "నాకు కొంచెం డబ్బులు తగ్గించవచ్చు కదా!"

బామ్మ "అదెలా వీలవుతుంది? నీకు తగ్గిస్తే వాళ్ళు అడుగుతారు. నాకు ఎలా గిట్టుబాటు అవుతుంది?"

స్వామి నాధన్ "నువ్వు తగ్గించకపోతే రేపటి నుంచి నేను రాను. అప్పుడు వాళ్ళూ రారు."

బామ్మ "నువ్వు రాక పోతే నాకేం జరగదా? నీకు పూర్ణ కుంభంతో స్వాగతం చెప్తాననుకోకు!"

స్వామి నాధన్ "నువ్వు పిలవకపోతే నేను ఇక రానే రాను!" పిల్లవాని పట్టుదల.

ఈ సంఘటన జరిగిన కొంత కాలానికి అంటే 1907వ సంవత్సరం స్వామి నాధన్ కంచి పీఠాధిపతి కావడం జరిగింది. అయిదు సంవత్సరాల పాటు వేద వేదంగాలు నేర్చుకున్నారు. ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగిపోయారు.ఆ తరువాత 21 సంవత్సరాలు సంపూర్ణ భారతదేశం స్వామి పర్యటించారు. ఆ క్రమంలో తాము నివసించిన దిండివనం వచ్చారు. ఊరు ఊరంతా తరలి వచ్చింది. ఇది నిజమా? మనముందు ఆడుకున్న స్వామి నాధన్ పీఠాధిపతి అయినాడు అని చెప్పలేనంత ఆశ్చర్యం. వేద ఘోషల మధ్య పల్లకిలో స్వామి నాధన్. కాదు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారు. ఊరంతా వారిని పులకరింతతో పలకరించటానికి, పూర్ణకుంభంతో స్వాగతించటానికి పోటీ పడ్డారు. ఒక్కరు తప్ప. ఆమే జంతికల బామ్మ.

ఆరోజు స్వామినాధన్ "నువ్వు పిలవకపోతే ఇక మీ ఇంటికి రానే రాను" అన్న బాలుడే.

బామ్మ "నీకోసం పూర్ణ కుంభంతో పిలుస్తాననుకున్నావా" అన్న బామ్మ.

ఇవన్నీ బామ్మ స్మృతి పథం లో మెదలటంతో ఆమె మాత్రం ఈ వేడుకకు దూరంగా ఉన్నది.

లోపల తన చేతి జంతికలు తిన్న బిడ్డడు ఆది శంకరుని పీఠానికి అధిపతి అయితే తాను స్వాగతించలేక పోతున్నానని దిగులు.

ఇక ఊరేగింపు బామ్మ ఉన్న వీధికి వచ్చింది.

స్వామి ఆదేశంతో బామ్మ ఇంటి ముందు పల్లకి ఆగింది.

తత్తరపాటు, తనను గుర్తుపట్టారని సంతోషం! తననుంచి పూర్ణ కుంభం స్వీకరిస్తారో లేదో సందేహం, ఇవన్నీ కలగలిపి వచ్చే కన్నీళ్లు. ఇదీ బామ్మ స్థితి.

స్వామి "ఆ జంతికల బామ్మ ఈ ఇంట్లోనే ఉందా. ఉంటే రమ్మనండి!" ఆ ప్రేమ పూరిత వాక్కులు బామ్మకు వినిపించాయి.

తత్తరపాటుతో పూర్ణ కుంభంతో గబగబా బయటకు వచ్చింది.

స్వామి అక్కడున్న శిష్యులతో "పూర్ణ కుంభం అందుకోండి!" అన్నారు.

వారు అందిస్తే స్వామి వారు స్వీకరిస్తూ చిరునవ్వుతో బామ్మ కేసి చూసారు. (నిన్ను పూర్ణ కుంభంతో పిలుస్తానా అన్నవుగా! ఇప్పుడు పూర్ణ కుంభం ఇచ్చావుగా)అన్నట్లున్నది స్వామి వారి చూపు బామ్మకు.

బామ్మ మనస్సులో "నీ గడప తొక్కుతానా అని ఇప్పుడు వచ్చి పిలిచావుగా!" అంటే తానే గెలిచానని బామ్మ సంతోషం.

భక్తుడి ముందు భగవంతుడు ఓడిపోయినా అది ఆయనకు సంతోషమే. (బిడ్డ చేతిలో తండ్రి ఓడిపోవడం లాంటిది.)

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు

అనగా 78 కోట్ల రూ.ల నగదు,41 కోట్ల రూ.లు విలువైన ఖరీదైన వస్తువులు,30కోట్ల రూ.ల విలవైన వివిధ డ్రగ్స్ వంటివి స్వాధీనం చేసుకున్నట్టు సిఎస్ జవహర్ రెడ్డి తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన గత నాలుగు రోజుల్లోనే వివిధ మోడల్ కోడ్ తనిఖీ బృందాల ద్వారా 3కోట్ల 39లక్షల రూ.ల విలువైన నగదు,మద్యం,ఇతర వస్తువులను స్వాధీన పర్చుకోగా వాటిలో 80 లక్షల రూ.ల నగదు,కోటి 60 లక్షల రూ.ల విలువైన మద్యం,29 లక్షల రూ.ల విలువైన డ్రగ్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సిఎస్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మరింత కట్టుదిట్టంగా అమలు చేయడం తోపాటు ఇతర అక్రమాల నియంత్రణకు రాష్ట్ర సరిహద్దులు,ఇతర ప్రాంతాల్లో 60 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు సహా 121 చెక్ పోస్టులు అందుబాటులోకి తేవడం జరుగుతోందని సిఎస్ తెలిపారు.

రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో ఓటు ఉన్నప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణాన్నికల్పించడం జరుగుతుందని సిఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు.ఎన్నికల బందోబస్తు నిమిత్తం కేంద్ర,రాష్ట్ర పోలీసు బలగాలతోపాటు తమిళనాడు,కేరళ, కర్నాటక పోలీసుల సహాయం తీసుకోవడం జరుగుతుందని సిఎస్ జవహర్ రెడ్డి చెప్పారు. ఈసారి ఎన్నికల్లో 85 ఏళ్ళు నిండిన వృద్ధులు,వివిధ అంగవైకల్యం కలిగిన ఓటర్లకు ఇంటి నుండే వారి ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం కల్పించడం జరుగుతోందని చెప్పారు.అలాగే ఓటు హక్కు ఆవశ్యకతపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించడం జరుగు తోందని సిఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈసమావేశంలో డిజిపి కెవి రాజేంద్ర నాధ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ బందో బస్తుకు లక్షా 50వేల మంది రాష్ట్ర పోలీసులతోపాటు 522 కంపెనీల స్టేట్ ఆర్మడ్ రిజర్వు పోలీసు,465 కంపెనీల సెంట్రల్ ఆర్మడ్ రిజర్వు పోలీసులతో పాటు కేరళ,తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుండి హెూంగార్డు తదితర స్థాయి పోలీసులను నియమించడం జరుగుతుందని తెలిపారు.రానున్న ఎన్నికల్లో శాంతిభద్రతల పరిరక్షణ,పటిష్ట బందోబస్తుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఎన్నికల సన్నద్దతపై పవర్ పాయింట్ ప్రజెంటేష్ చేస్తూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో 4కోట్ల 9లక్షల 41వేల 182 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 46వేల 165 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు.సెక్యూరిటీ సిబ్బందికి 12వేల 683 వాహనాలు,పోలింగ్ సిబ్బందికి 13వేల 322 వాహనాలు అవసరం ఉంటుందని వివరించారు.ఎన్నికల నిర్వహణకు 175 మంది అసెంబ్లీ,25 మంది పార్లమెంట్ రిటర్నింగ్ అధికారులు,829 మంది మంది అసెంబ్లీ,209 మంది పార్లమెంట్ ఎఆర్ఓలు,5వేల 67 మంది సెక్టోరల్ అధికారులు,5వేల 67 మంది సెక్టోరల్ పోలీస్ అధికారులు,18వేల 961 మంది మైక్రో అబ్జర్వర్లు,55వేల 269 మంది ప్రిసైడింగ్ అధికారులు,2లక్షల 48వేల 814 మంది పోలింగ్ అధికారులు,46వేల 165 బూత్ స్థాయి అధికారులు,416 మంది జిల్లా స్థాయి నోడలు అధికారులు అవసరం ఉండగా వారంతా సిద్ధంగా ఉన్నారన్నారు.ఇప్పటికే రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్లకు,జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లకు,అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ జరిగిందని సిఇఓ మీనా పేర్కొన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలోని 46వేల 165 పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపు,తాగునీరు,ఫర్నిచర్,విద్యుత్ దీపాలు,మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాలను కల్పించడం జరిగిందని సిఇఓ మీనా పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమా వళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో మోడల్ కోడ్ బృందాలు చురుగ్గా పని చేస్తున్నాయని తెలిపారు. జనవరి నుండి ఇప్పటి వరకూ 176 కోట్ల రూ.ల విలువైన నగదు,మద్యం,ఇతర వస్తువులను గత నాలుగు రోజుల్లో 3 కోట్ల 39 లక్షల విలువైన నగదు,మద్యం,వంటివి స్వాధీనం చేసుకున్నట్టు సిఇఓ మీనా వివరించారు.

ఇంకా ఈసమావేశంలో హెూం,పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి,విద్యాశాఖల ముఖ్య కార్యదర్శులు హరీశ్ కుమార్ గుప్త,శశిభూషణ్ కుమార్,ప్రవీణ్ ప్రకాశ్,రాష్ట్ర చీఫ్ కమీషనర్ స్టేట్ టాక్సు గిరిజా శంకర్,విద్యాశాఖ కమీషనర్ సురేశ్ కుమార్,హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్,సిడిఎంఏ శ్రీకేశ్ బాలాజీ రావు,అదనపు సిఇఓ హరీంద్ర ప్రసాద్, స్పెషల్ ఎన్ఫోర్సుమెంటు బ్యూరో డైరెక్టర్ రవి ప్రకాశ్ తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రజత్ భార్గవ,విజయానంద్,ఐటి కార్యదర్శి కె.శశిధర్,టిఆర్అండ్బి కార్యదర్శి ప్రద్యుమ్న,అదనపు డిజి బాగ్చి,తదితర అధికారులు పాల్గొన్నారు.

### 'వారి ప్రేమలే పార్టీలను చీల్చాయి'

ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌తో కలిసి శివసేన, ఎన్సీపీ (ఎంవీఏ) మహారాష్ట్రలో అధికారంలోకి వచ్చాయి. ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2022లో ఏక్‌నాథ్ శిందే మెజార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో బయటకు వెళ్లి, భాజపాతో చేతులు కలిపారు. దాంతో సంకీర్ణ ప్రభుత్వం కూలిపోయింది. భాజపా, శివసేన(శిందే వర్గం) ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. గత ఏడాది అజిత్ పవార్ కూడా ఎన్సీపీని చీల్చి.. తన మద్దతుదారులతో కలిసి భాజపా ప్రభుత్వంతో చేతులు కలిపారు. ఇదిలాఉంటే.. తమ కూటమి మహారాష్ట్రలో 40కు పైగా లోక్‌సభ స్థానాలను గెలుచుకుంటుందని సీట్ల సర్దుబాటు సందర్భంగా అమిత్ షా ధీమా వ్యక్తంచేశారు.

### ఆంధ్రప్రదేశ్ ఈఏపీసెట్ 2024 పరీక్ష తేదీల్లో మార్పు..!

మేనేజ్‌మెంట్ అండ్ కన్ఫెక్షనరీ టెక్నాలజీ సెమిస్టర్ పరీక్షల ఫీజు గడువు మార్చి 22వ తేదీతో ముగుస్తోంది. 2, 4, 6 సెమిస్టర్ల సబీసీఎస్ గడువు శుక్రవారంతో ముగుస్తుందని యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డా శ్రీరంగప్రసాద్ ఓ ప్రకటలో తెలిపారు. మార్చి 27వ తేదీ వరకు ఆలస్య రుసుముతో ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

### మమ్మల్ని మళ్ళీ గెలిపించండి : అమర్నాథ్

పంచుతూ రాష్ట్రాన్ని శ్రీలంకగా మారుస్తోందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించిన పార్టీలు ఇప్పుడు తమకన్నా మెరుగైన పథకాలు, ఇంతకన్నా ఎక్కువ డబ్బులు ఇస్తామని ప్రగల్భాల్ పలుకుతున్నాయని, వీరు ఇచ్చే పథకాలతో రాష్ట్రం సింగపూర్ గా మారిపోతుందా?అని అమర్నాథ్ ప్రశ్నించారు. నెరవేర్చలేని హామీలు ఈ పార్టీలు ఎన్ని అయినా ఇస్తాయని, ఇటువంటి పార్టీల అబద్దాల ప్రచారాలను నమ్మద్దని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. గాజువాక నియోజకవర్గం 500 కోట్ల రూపాయలు ఖర్చుతో అభివృద్ధి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డికి దక్కుతుందని అమర్నాథ్ చెప్పారు. ఇది ఇలా ఉండగా ఈ ఎన్నికలలో జెండా పట్టుకుని పార్టీ విజయం కోసం పనిచేసే వారిని మాత్రమే తాము గుర్తిస్తామని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ నియోజకవర్గం నుంచి అమర్నాథ్ ను గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ ప్రాంతానికి చేసిన మేలును ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని సూచించారు. వైసీపీ సీనియర్ నాయకుడు దేవరెడ్డి మాట్లాడుతూ సచివాలయ వాలంటీర్ల వ్యవస్థతో పథకాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తోంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని చెప్పారు సమాజంలో మన గౌరవం కొనసాగాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డిని అధికారులు తీసుకురావాలని అందులో భాగంగా అమర్నాథ్కు ఎంపీ అభ్యర్థి ఝాన్సీ కి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

57 వ వార్డు ఇంచార్జ్ కోమటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అమర్నాథ్కు వడ్లపూడి ప్రాంతం నుంచి భారీ మెజార్టీని అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్, గాజువాక క్లస్టర్-4 అధ్యక్షులు బొడ్డ గోవింద్, జే.సీ.యస్ క్లస్టర్-4 అధ్యక్షులు వాడపల్లి రామచంద్రరాజు, 79 వార్డు ఇంచార్జ్ అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, 88 వార్డు ఇంచార్జ్ గంధ్రేడ్డి మహాలక్ష్మి నాయుడు, 86 వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, బీ. సీ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమీల రాణి, ప్రగడ వేణు బాబు, కోమటి రమాదేవి, బొడ్డేటి మోదీనాయుడు, కాండ్రేగుల రమణ, ఎన్నేటి రమ ణ, చిత్రాడ రమణ, సబ్బవరపు పార్వతి, గాలి రమణమ్మ, ఆడారి శ్రీనివాస్ కర్ణం లక్ష్మి, బుగిది రామలక్ష్మి, కాండ్రేగుల కనకలక్ష్మి,పోలవరపు నాగవేణి, రుక్సానా, ప్రగడ శ్రీనివాస్, నమ్మి ప్రసాద్, వడ్లపూడి ఈశ్వరావు, జెర్రిపోతుల ఈశ్వరావు, కాండ్రేగుల అప్పలనాయుడు,వర్రె రాజు, బలిరెడ్డి నాగేశ్వరావు, డా. జొన్నకూటి విజయకుమార్, గుడ్ల శివారెడ్డి,ప్రగడ గోవిందా రాజు, బోండా గోవిందరాజు, మార్పు శేషు, బొడ్డ సూరిబాబు, కొప్పుల రమేష్,చొప్ప శ్రీనివాస్, వియ్యపు నానీ, వంద్రాసి వెంకటరావు, వంద్రాసి సన్యాసరావు, శీరం పాపారావు, దాసరి అప్పారావు, మింది రాజు, బోండా గోవిందరాజు, బెల్లంకొండ తిలక్ రాజు, సారిపల్లి దేవుడు, చెబోలు, సుందర మూర్తి, శీరపు నాగరాజు, గంధవరపు మురళి, చెబోలు వెంకటేశ్వరావు, కాండ్రేగుల అప్పారావు, యల్లాపు సూర్యనారాయణ, చిత్రాడ రాజు, బొట్ట రమణ, బెల్లంకొండ తిలక్ రాజు, వేముల వెంకన్న, రమేష్ జాకారియస్, సుందరమూర్తి, కణితి అప్పలరాజు, కణితి నగష్, అతికంశెట్టి రవి,పిన్నింటి సంతోష్, వియ్యపు నానీ, సిరాపానాశెట్టి నాగసూరి, కుంద్రపు అప్పారావు, సోక్కర రమణ, నరవ రమణ, కెల్లా అప్పలరాజు,చినిగే ఇశ్రాయేలు, తోట గోవిందా రావు, దాక కృష్ణ, చట్టి రాము, పట్నాల అప్పారావు, మజ్జి పుష్ప కుమారి, పోలేటి సూరిప్పారావు, కోసూరి ముత్యాల అప్పలసూరి, వల్లెపు మోసెస్, కోరుకొండ రాజేష్, దేవర తాత రావు, కర్రీ రాంబాబు, రమణ, ఉరిటి శ్రీను, ద్రోణద్రి సూరిబాబు, ఆర్. యస్. యన్ రాజు, గుంట్ల శ్రీను,వారధి శ్రీను, కెల్లా అప్పలరాజు పరుపుల సత్తి బాబు, బొడ్డు సీతారామ్, ఇంజరాపు శ్రీను, రేయి జగదీష్ రెడ్డి, బొడ్డు సుమంత్, కర్రీ అంజి, కాండ్రేగుల మనోహర్, అరంగి రంజిత్,బంధం పరదేశి, పిల్లి అప్పారావు, సేనాపతి సింహాచలం, నాయుడు యాదవ్, గొల్లవిల్లి వెంకట రావు, తోట గోవిందరావు, రాజబాబు, కర్ణం పెంటారావు, కర్రీ తాత రావు, కొన్న సతీష్, కొన్న ప్రకాష్, దుగ్గపు రమణ, దాసరి అప్పారావు, పాలిశెట్టి కిషోర్, అధిక సంఖ్యలో మహిళలు, వై. యస్.ఆర్. సీ. పీ శ్రేణులు పాల్గొన్నారు.

### ఉరుములు, మెరుపులతో ఏపీలో వర్షాలు

చెట్లు, టవర్స్, పోల్స్ కింద ఉండరాదన్నారు. పొలాలు, మైదానాలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా.. సురక్షితమైన ప్రదేశాలను ఆశ్రయించాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచనలు జారీ చేసింది.

### డిఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్ కోసం పోస్టర్ విడుదల

వివిధ రాష్ట్రాలు మరియు సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 8 జట్లు పాల్గొంటాయి. ప్రారంభోత్సవ కార్యక్రమం 21 మార్చి-2024న రైల్వే స్టేడియంలో మరియు ముగింపు కార్యక్రమం 24 మార్చి-2024న నిర్వహించబడుతుంది. పురుషుల జట్లలో పాల్గొనే జట్లు కిట్ విశ్వవిద్యాలయం/ భువనేశ్వర్, డిబి క్లబ్/ చెన్నై, ఈస్ట్ కోస్ట్ రైల్వే/ విశాఖపట్నం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, / యానాం, సెయింట్ జాన్స్ కళాశాల/ చెన్నై, తూర్పుగోదావరి, శ్రీకాకుళం మరియు ప్రకాశం జిల్లాల జట్లు. మహిళా జట్లలో కిట్ విశ్వవిద్యాలయం/ భువనేశ్వర్ జెప్పియార్ యూనివర్సిటీ/ చెన్నైటీ చెన్నై కళాశాల/ చెన్నై మరియు ఎన్‌బిపి ట్రస్ట్/ విజయవాడ.

### జగన్ అందుకే చివరి అస్త్రాన్ని బయటికి తీశారు: చంద్రబాబు

సమర్థవంతమైన నాయకత్వాన్ని గెలిపించుకోవాలని సూచించారు. ఆన్ లైన్ ద్వారా సులభంగా ఓటు హక్కు పొందే అవకాశం ఉందని యువతకు సూచించారు.

రాక్షస పాలన అంతంలో ప్రతి ఓటూ, ప్రతి సీటూ కీలకమని అన్నారు. యువత తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఓటు నమోదు చేసుకుని మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ మేరకు చంద్రబాబు నేడు పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 20-03-2024

## పన్నులు - ప్రోత్సాహకాలు

స్వాతంత్ర్యం సిద్ధించి 77 సంవత్సరాలైనప్పటికీ ఇంకా మనం బ్రతిమాలి పన్నులు కట్టించుకునే స్థాయిలో ఉన్నాము. రాయితీలు, ప్రోత్సాహకాలు బహిరంగంగా ప్రకటిస్తూ పన్ను ఎగవేతదారుల ఆలోచనలను మళ్ళించాలని ప్రయత్నిస్తున్నాం. ఈ రోజు ఆదాయపు పన్ను శాఖ తాజా గణాంకాలు వెల్లడిస్తూ గడచిన సంవత్సరం కంటే ఇప్పటివరకు 18.4 శాతం ఆదాయం అధికంగా లభించినట్లు సంబరపడుతూ తెలియజేసింది. వాస్తవానికి అధిక శాతం వ్యాపారస్తులు ఇంకా పన్నులు ఎగవేస్తూనే ఉన్నారు. ఏడు లక్షల వరకు ఆదాయ పరిమితిని పెంచినప్పటికీ ఎవరికి వారు తమ ఆదాయాన్ని కప్పి ఉంచుతూ పన్నులు ఎగవేస్తూనే ఉన్నారు. ఉదాహరణకు 40 లక్షల రూపాయల విక్రయం వరకు వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) చెల్లించవలసిన అవసరం లేకుండా మినహాయింపు ఇచ్చారు. ప్రభుత్వ అంచనాల ప్రకారం వర్తకుడికి తన విక్రయాలపై పది శాతం లాభం ఉంటుందని, అతడికి సాలీనా నాలుగు లక్షల రూపాయలు ఆదాయం లభిస్తుందని అంచనా వేశారు. కానీ, వర్తకుల లాభాలు చూస్తే కళ్ళు చెదరక మానవు. మందుల షాపుల వ్యవహారాన్ని గమనిస్తే కనీసపు లాభం 50శాతం నుండి 60 శాతం వరకు ఉంటుంది. కొంత మంది కొనుగోలుదారులకు 10 శాతం నుండి 30 శాతం వరకు రాయితీ కూడా ఇస్తున్నారు. అలాగే పండ్లు, చెప్పులు, ఫ్యాన్సీ, గిఫ్ట్ ఆర్టికల్స్ వంటి వస్తువుల విక్రయాలలో నూరు శాతం లాభం నుండి 200 శాతం వరకు ఆర్జిస్తున్నారు. ఇక వస్త్ర వ్యాపారం అయితే చాలాచోట్ల నాలుగు రెట్లువరకు లాభార్జనతో నడుస్తోంది. అనేక చోట్ల బిల్లులు లేకుండానే కోటానుకోట్ల వ్యాపారం జరిగిపోతోంది.

ఇక విద్య వ్యాపారం కాదని మన దేశంలో దాని విక్రయాన్ని నిషేధిస్తే సొసైటీల రూపంలో విద్యావ్యాపారం అసంఖ్యాకంగా జరుగుతోంది. డొనేషన్ల పేరిట, అదనపు ఫీజుల పేరిట రశీదులు ఇవ్వకుండా స్వీకరించే ధనం ఈ రంగంలో ఆయా విద్యా సంస్థల అభివృద్ధిని చూస్తే అర్థమౌతుంది. విద్యా సంస్థలు సొసైటీల రూపంలో వ్యాపారం చేస్తూ ఆస్తులను పెంచుతున్నాయని ప్రజలనూ ప్రభుత్వాన్నీ భ్రమింపచేస్తూ వాటి నిర్వాహకులు మాత్రం వ్యక్తిగతంగా కోట్లకు పడగలెత్తుతున్నారు. వీరిపై అప్పుడప్పుడు ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహించినప్పటికీ విద్యాసంస్థల వ్యాపార శైలిలో ఏ మాత్రం మార్పులేదు సరికదా వారంతా రాజకీయవేత్తలుగా పరిణతి చెంది ప్రజాప్రతినిధులుగా ఎన్నికై, మంత్రులై సమాజాన్ని శాసిస్తున్నారు.

వ్యవసాయ రంగంది కూడా అలాంటి పరిస్థితే. వ్యవసాయం ఒకప్పుడు గడ్డు పరిస్థితులలో ఉండేది. కానీ ఆధునిక వ్యవసాయం సాంప్రదాయాన్ని దాటుకుని చాలా ముందుకు వచ్చింది. వ్యవసాయ ఫలసాయంపై ఆదాయపు పన్ను లేని కారణంగా ఎంతోమంది తమ అక్రమ సంపాదనను వ్యవసాయార్జితంగా చూపిస్తూ తెల్ల ధనంగా మార్చుకుంటున్నారు. రాజకీయ నాయకులకు ఇలాంటిది వెన్నతోపెట్టిన విద్య. శరద్‌పవార్ అనబడే మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కుమార్తె సుప్రియా సూలే రెండు ఎకరాల భూమిలో వ్యవసాయం చేసి 180 కోట్లు ఆర్జించినట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు. చిత్రంగా ఈ ఆదాయంపై జరిగిన విచారణ ఎటువంటి ముగింపు లేకుండానే ముగిసిపోయింది. ఇలాంటి అక్రమ అదాయ విధానాలపై ప్రభుత్వం ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ అక్రమార్జనులు నూతన మార్గాలు కనిపెడుతూనే ఉన్నారు. ఉదాహరణకు గ్రామాలలో నిరక్షరాస్యులైన అనేకమంది రైతులు తమ భూములను విక్రయించి కోట్లలో నల్లధనం స్వీకరిస్తున్నారు. వీరికి తాము స్వీకరించిన నోట్లు అసలైనవా? నకిలీవా? అని పరిశీలించుకునే పరిజ్ఞానం కూడా ఉండదు. తాము చట్టరీత్యా తీసుకోవలసిన ధరకు మించి నల్లధనాన్ని స్వీకరిస్తున్నామని తెలిసి కూడా నిర్భయంగా స్వీకరిస్తున్నారు. అంతేకాక సదరు సొమ్మును రహస్యంగా బంగారం కొనేందుకు, మరొక భూమిని కొనేందుకు వినియోగిస్తున్నారు. ఇటువంటి వారికి ఎప్పుడో కాని ఆదాయ పన్నుశాఖ అధికారులు తారసపడటలేదు.

మన దేశంలో బంగారం వ్యాపారం ద్వారా కూడా అనేకమంది కోటానుకోట్లు అక్రమంగా ఆర్జిస్తున్నారు. బంగారం క్రయవిక్రయాలను చట్టబద్దీకరించకపోవడం వలన బంగారం దొంగతనాలు కూడా అపరిమితంగా జరుగుతున్నాయి. బంగారం కొనాలంటే వారికి విధిగా లైసెన్సు ఉండాలని, ఏ రోజుకారోజు ఎవరినుండి ఎంత బంగారం కొన్నారో అధికారులకు తెలియజేయాలనే నిబంధన లేకపోవడం వలన దొంగబంగారం యథేచ్ఛగా కొనుగోలు చేయబడడమే కాకుండా నల్లధనంతో కొనేవారికి వీరు ఎంతో వెసులుబాటు కల్పిస్తున్నారు. సినిమా రంగం, వైద్య రంగం నల్ల ధనానికి పెట్టింది పేరుగా ఉన్నాయి. ఇక్కడ జరిగే లావాదేవీలు ఎవరికీ అంతుబట్టవు.

ఇటువంటి అక్రమార్జనలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నోట్ల రద్దు వంటి అనేక చర్యలు తీసుకున్న కారణంగా కొందరు విధిలేని పరిస్థితులలో చెల్లిస్తున్న మొత్తాలు అదనపు ఆదాయాన్ని సూచిస్తున్నాయి. అక్రమ వ్యాపారాలు, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు నల్లధనంతో మాత్రమే జరుగుతున్నాయి. గతంలో నల్లధన్నాన్ని పట్టించేందుకు సహకరించిన వారికి ప్రభుత్వం 20శాతం ప్రోత్సాహం ఇచ్చేది. అనంతరం అందులో అధికారులకూ భాగం కల్పించారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఈ 20 శాతం ప్రోత్సాహకాన్ని వివిధ రకాల ప్రకటనల ద్వారా ప్రజలలో వ్యాప్తి చేసింది. తర్వాతి కాలంలో ప్రభుత్వాలు ఈ ప్రకటనను రద్దు చేయగా పన్ను చెల్లించడం అనే సామాజిక బాధ్యతపై ఫిర్యాదులను కూడా ప్రోత్సహించడంలేదు. ప్రభుత్వాలు వీటిపై దృష్టి సారిస్తే, దేశ వ్యాప్తంగా మద్య నిషేధం, పొగాకు ఉత్పత్తులపై నిషేధం కూడా సాధ్యమౌతాయి. ప్రజలు ఆరోగ్యంగాను, ఆనందంగాను జీవించే అవకాశాలు మెరుగుపడతాయి.

-సూరంపూడి వీరభద్రరావు


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. 30245631, తేదీ. 14.03.2024

వివరణ: (1) వెల్డ్ ట్రిమ్మర్ పవర్ ప్యాక్ వెర్షన్ A.T వెల్డింగ్ కొరకు RDSO స్పెసిఫికేషన్ నెం. TM/SM/9 తేదీ 16.08.1991 సెకండ్ రివిజన్-2023నకు ధృవీకరించినది 12 నెలల వారంటీతో సప్లయి చేయుట. పరిమాణం: 14 నెంబర్లు. (2) వెల్డ్ ట్రిమ్మర్ పవర్ ప్యాక్ వెర్షన్ A.T వెల్డింగ్ కొరకు RDSO స్పెసిఫికేషన్ నెం. TM/SM/9 తేదీ. 16.08.1991 సెకండ్ రివిజన్-2023నకు ధృవీకరించినది 12 నెలల వారంటీతో సప్లయి చేయుట. పరిమాణం: 23 నెంబర్లు. తనిఖీ చేయువారు: TPI

సూచన: మెటీరియల్ 60 రోజులులోగా సప్లయి చేయాలి.

టెండరు తెరచు తేదీ మరియు సమయం: 11.04.2024న 1500 గంటలకు

పూర్తి వివరాలు లభించు చోటు: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు

PR-1185/O/23-24




ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రాష్ట్ర రాజధాని లక్నోలో మే 17వ తేదీ వరకు 144 సెక్షన్ విధించింది. రాబోయే లోక్‌సభ ఎన్నికలు, హెూలీ, రంజాన్‌తో పాటు ఇతర

## లక్నోలో మే 17 వరకు 144 సెక్షన్..

మతపరమైన పండుగల దృష్ట్యా లక్నోలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు నగర పోలీస్ అధికారి ఉపేంద్ర కుమార్ అగర్వాల్ వెల్లడించారు. ఇక లక్నో లోక్‌సభ నియోజకవర్గానికి ఐదో దశలో మే 20న ఎన్నికలు జరగనున్నాయి. మొత్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19, 26 తేదీలతో పాటు మే 7, 13, 20, 25 తేదీలలో, జూన్ 1వ తారీఖున ఇలా ఏడు దశల్లో జరుగుతాయి. ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన ఉంటుంది.

ఇక పోలీసుల నిషేధాజ్ఞల ప్రకారం, ఐదుగురి కంటే ఎక్కువ మంది ఒకచోట చేరకూడదు. పాదయాత్రలు నిర్వహించడం, బాణసంచా కాల్చడం, లౌడ్ స్పీకర్లు, మ్యూజిక్ బ్యాండ్‌లను వినియోగించడం వంటివి చేయకూడదు. అలాగే ముందస్తు అనుమతి లేకుండా సామాజిక కార్యక్రమాలు, నిరసనలు, నిరాహార దీక్షలు చేపట్టడంపై నిషేధం ఉంటుంది.

ఇదిలాఉంటే.. లక్నోలో సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి రవిదాస్ మెహ్రోత్రాపై అధికార బీజేపీ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను బరిలోకి దింపుతోంది. ఇక రాజ్‌నాథ్ సింగ్ 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో లక్నో నుంచి గెలిచారు. కాగా, 1991 నుంచి లక్నో స్థానం బీజేపీకి కంచుకోటగా ఉన్న విషయం విదితమే.

## భీమిలి సీటు టిడిపి కి ఇవ్వాలని ప్రజల ఆకాంక్ష

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గం లో టిడిపి కి సీటు ఇవ్వాలని టిడిపికి ఇస్తే కార్యకర్తలందరూ కలిసి భీమిలి కంచుకోట అయినటువంటి టిడిపి పార్టీనిపార్టీని గెలిపించుకుంటామని నాయకులు నియోజకవర్గం ప్రజలు కార్యకర్తలు గట్టి పట్టుదలతో ఉన్నారు ఈ విషయంలో విజయం కోసం ఆలోచించి సీటు ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు ఆసక్తితో ఎదురుచూపులు చూస్తున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పీతల గోవింద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో మంగాపురం కాలనీ, తార యూత్ ఆహ్వానం మేరకు పీతల గోవింద్ విచ్చేసి ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు అలాగే కార్యక్రమంలో మాట్లాడుతూ పవిత్రమైన పండుగ రంజాన్ ఉపవాస దీక్షలు ఉపక్రమిస్తున్న ముస్లిం సోదరులందరికీ ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే ఎంవీవీ సత్యనారాయణ విశాఖ ఎంపీ & విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గారు ఆధ్వర్యంలో ఎంపీ నిధుల ద్వారా షాదీ ఖానా భవనంను పనులను పరిశీలించారు అలాగే త్వర త్వరగా భవనం స్లాబ్ కూడా అయిపోతుందని తెలియజేశారు.

## బహుమతి

ఒక పోస్ట్‌మాన్ ఒక ఇంటి తలుపు తట్టి "లేఖ" అని పిలిచాడు.

"వస్తున్నాను" అని ఇంటిలోపల చిన్నపిల్ల గొంతు వినిపించింది.

కానీ ఆ వ్యక్తి రాలేదు. మూడు, నాలుగు నిమిషాలు గడిచాయి.

చివరగా, పోస్ట్‌మ్యాన్ కోపంగా, "ఏయ్, త్వరగా వచ్చి లెటర్ తీసుకో.

మళ్ళీ చిన్నపిల్ల గొంతు వినిపించింది, "సార్, డోర్ కింద లెటర్ పెట్టండి. నేను వస్తున్నాను."

పోస్ట్‌మాన్, "ఇది రిజిస్టర్డ్ లెటర్. దీనికి ఆమోదం కావాలి. కాబట్టి, మీ సంతకం అవసరం."

10 నిమిషాల తర్వాత తలుపు తెరిచినప్పుడు చిరాకుపడ్డ పోస్ట్‌మ్యాన్ నోరు జారాడు.

కాళ్లు లేని ఒక అమ్మాయి ఉత్తరం తీయడానికి అతని ముందు మోకరిల్లింది.

పోస్ట్ మ్యాన్ శాంతియుతంగా ఉత్తరం అందజేసి విచారంగా వెనక్కి వెళ్లిపోయాడు.

ఇలాగే రోజులు గడిచిపోయాయి.

పోస్ట్‌మ్యాన్ అమ్మాయి ఇంటికి ఉత్తరం పంపినప్పుడల్లా, అతను తలుపు తెరిచే వరకు వేచి ఉండేవాడు.

దీపావళి సమీపిస్తోంది, పోస్ట్‌మ్యాన్ ఎప్పుడూ చెప్పులు లేకుండా ఉండటం అమ్మాయి గమనించింది.

కాబట్టి, పోస్ట్‌మ్యాన్ లేఖను అందించడానికి వచ్చిన తర్వాత, ఆ మహిళ నిశ్శబ్దంగా నేలపై ఉన్న పాదముద్రల నుండి పోస్ట్‌మ్యాన్ పాదాలను కొలిచింది.

దీపావళికి ముందు, అమ్మాయి అతనితో, "అంకుల్, ఇది మీకు నా దీపావళి బహుమతి" అని చెప్పింది.

పోస్ట్‌మ్యాన్, "నువ్వు నాకు కూతురివి నీ నుండి నేను బహుమతి ఎలా పొందగలను?" అన్నాడు.

అమ్మాయి ఒప్పించడంతో పోస్ట్‌మ్యాన్ ప్యాకెట్‌ని ఇంటికి తీసుకెళ్లి తెరిచాడు.

అతను ఒక జత బూట్లు చూసినప్పుడు అతని కళ్ళు కన్నీళ్లతో నిండిపోయాయి, ఎందుకంటే అతని మొత్తం సేవలో, అతను చెప్పులు లేకుండా ఉన్నాడని ఎవరూ గమనించలేదు.

మరుసటి రోజు, పోస్ట్‌మాన్ తన పోస్టాఫీసుకు చేరుకుని, తక్షణమే తనను బదిలీ చేయాలని పోస్ట్ అధికారిని వేడుకున్నాడు.

పోస్ట్‌మాస్టర్ కారణం అడగగా, అతను కన్నీళ్లతో ప్రతిదీ చెప్పాడు,

"అయ్యా, ఈరోజు తర్వాత నేను ఆ వీధికి వెళ్ళలేను. ఆ చిన్నారి నన్ను చెప్పులు లేకుండా చూసి బూట్లు ఇచ్చింది నేను ఆమెకు కాళ్ళు ఎలా ఇవ్వగలను?"

## తక్కువ కాంతిలో ఫొటోగ్రఫీ ప్రమాణాలతో రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ

### - రూ. 18,999 నుంచి ప్రారంభం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రియల్ మీ అనేది భారత దేశంలో అత్యంత నమ్మదగ్గ స్మార్ట్‌ఫోన్. ఇది రియల్ మీ నార్జో అనేది ఒక స్టైలిష్ స్మార్ట్‌ఫోన్. అది మెరుగైన వినియోగదారుని అనుభవాన్ని ఇస్తుంది. భారత దేశంలో 16 మిలియన్ల వరకు పెరుగుతున్న వినియోగదారులను కలిగి ఉన్న రియల్ మీ నార్జో తరువాత తరం స్మార్ట్‌ఫోన్ లను సూచిస్తుంది. ఈ పరికరాలు మెరుగైన టెక్నాలజీ ప్రీమియం ఫీచర్స్ తో వినియోగదారుల వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలియజేస్తూ కర్వ్ లో ముందు ఉండడానికి వినియోగదారులకి సహాయం చేస్తుంది. కొత్త రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ తక్కువ కాంతి లో కూడా ఫోటోలు తియ్యగలిగే ప్రమాణాలను కలిగి ఉంది. ఇది రియల్ మీ ఆధునీకరణ, గొప్పతనాన్ని మరింత మెరుగైన విధంగా చేస్తుంది.

రియల్ మీ లైన్ అప్ ద్వారా నార్జో ను మెరుగైన విధంగా తీసుకొని వస్తూ వినియోగ దారులకి మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించాలని ప్రణాళికా బద్ధంగా నిర్ణయించుకున్నాయి. రియల్ మీ యొక్క నార్జో యమజాన్ డాట్ ఇన్ వెబ్సైట్ లో అందుబాటులో ఉంటుంది మరియు అది తన వినియోగదారులకి మెరుగైన టెక్నాలజీ



ను తేవాలి అని నిబద్ధత తో ఉంది. రియల్ మీ యొక్క రెండు ప్లాట్ఫారం ల యొక్క ఆలోచన తో రియల్ మీ మార్చ్ 2023 లో యమజన్ ఆన్లైన్ స్టోర్ ను ప్రవేశ పెట్టింది.

స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రియల్ మీ మెరుగైన ఫీచర్స్ తో శక్తివంతమైన నార్జో 70 ప్రో 5 జి ను ప్రవేశ పెట్టింది. అద్భుతమైన, బ్లర్ లేని ఫోటోలను తియ్యడానికి ఆప్టికల్ ఇమేజ్ స్టెబులైజేషన్( ఓ ఐ ఎస్) తో భారత దేశపు మొదటి 50 ఎంబి కెమెరా అయిన ఐ ఎం ఎక్స్ 890 ను తయారు చేసింది.ఈ స్మార్ట్‌ఫోన్ యొక్క చూపు హారియాజన గ్లాస్ డిజైన్ వల్ల మరియు 120హెచ్‌జెడ్ అల్ట్రా స్మూత్ ఏమోలెడ్ డిస్ప్లే వల్ల మెరుగు అవుతుంది. ఇది విభిన్నమైన రంగులని నలుపు రంగును అందిస్తుంది. మీడియా టెక్ డిమెన్సిటీ 7050 5 జి చిప్ సెట్ వారి పరికరం బాగా పని చేస్తుంది మరియు వేగవంతమైన ఇంటర్నెట్ కోసం 5 జి ని జోడిస్తుంది. విభాగం లో మొదటి రియల్ మీ నార్జో 70 ప్రో స్క్రీన్ ని ముట్టుకోకుండా ఎలాంటి చార్యలనైనా ఎయిర్ గెస్చర్స్ ద్వారా నియంత్రిస్తుంది. ఎక్కువ వాడినప్పుడు మెరుగైన పనితీరు కోసం అది వేడిని విదూయాల చేసే 3 డి వి సి కూలింగ్ సిస్టమ్ తో వస్తుంది.







# కొలెస్ట్రాల్ పెరిగిపోతోందా..



కొలెస్ట్రాల్ ఎంత ప్రమాదకరమైందైనా ప్రకృతిలో లభించే పదార్థాలతో సులభంగానే నియంత్రించ వచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఒక్క కొలెస్ట్రాల్ నియంత్రించగలిగితే సగం సమస్యలకు చెక్ పెట్టినట్లే. ప్రకృతిలో విరివిగా లభించే కొన్ని సీడ్స్ ఇందుకు అద్భుతంగా ఉపయోగపడతాయి.

కొలెస్ట్రాల్ అనేది రక్తంలో పేరుకుపోయే కొవ్వు లాంటి పదార్థం. మన ఆహారపు అలవాట్ల వల్లే ఇది పేరుకుపోతుంటుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ఉండటం వల్ల మధుమేహం, రక్తపోటు, గుండెపోటు వంటి ప్రమాదకర వ్యాధులు చుట్టుముడుతుంటాయి. అందుకే కొలెస్ట్రాల్ ను నిర్మూలిస్తే అన్ని వ్యాధులు దూరమౌతాయి. కొలెస్ట్రాల్ సమస్యను నిర్మూలించేందుకు కొన్ని సీడ్స్ ఉపయోగపడతాయి. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దాంతోపాటు మోనో అన్‌శాచ్యురేటెడ్ ఫ్యాట్, పోలీ అన్‌శాచ్యురేటెడ్ ఫ్యాట్, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. సీడ్స్ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ చాలా సులభంగా తగ్గుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పదార్థాలతో కొలెస్ట్రాల్ నిర్మూలన సాధ్యమౌతుంది.

సాధారణంగా మనం తరచూ తినే కొన్ని పండ్ల విత్తనాలే ఇవి. మనం తెలియకుండా పడేస్తుంటాం. అందులో ఒకటి ఆనపకాయ విత్తనాలు. ఇందులో పోషకాలు చాలా ఎక్కువ మోతాదులో ఉంటాయి. ముఖ్యంగా ఫైబర్, ప్రొటీన్లు, మోనో అన్‌శాచ్యురేటెడ్ ఫ్యాట్, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్, మాంగనీస్, మెగ్నీషియం, ఫాస్పరస్‌తో పాటు ఫైటో స్టెరోల్ ఉండటంతో కొలెస్ట్రాల్ సమస్య చాలా త్వరగా తగ్గుతుంది.

ఇక రెండవది ఫ్లక్స్ సీడ్స్. ఇందులో ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ , ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్ పెద్ద మొత్తంలో ఉంటాయి. కొలెస్ట్రాల్ తగ్గించాలంటే ఈ విత్తనాల్ని పౌడర్‌గా చేసుకుని నీళ్లలో కలుపుకుని తాగితే మంచి ఫలితాలుంటాయి. దీంతోపాటు చియా సీడ్స్ కూడా కొలెస్ట్రాల్ తగ్గించేందుకు దోహదం చేస్తాయి. ఇందులో కూడా ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌తో పాటు ఇతర పోషకాలుంటాయి. వీటితోపాటు ఇందులో ప్రొటీన్లు, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్, యామిన్, మెగ్నీషియం, మాంగనీస్ పుష్కలంగా ఉంటాయి.

ఇక మరో అద్భుతమైన ఔషధ గింజలు నువ్వులు. ఇతర విత్తనాల్లానే ఇందులో కూడా పోషక పదార్థాలు ఎక్కువ. ఫైబర్, 5 రకాల ప్రొటీన్లు, మోనో అన్‌శాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్, కాపర్, మాంగనీస్, మెగ్నీషియం ఉంటాయి. ఈ విత్తనాలను రోజువారీ డైట్‌లో భాగంగా చేసుకుంటే అద్భుతమైన ప్రయోజనాలుంటాయి. కేవలం కొలెస్ట్రాల్ తగ్గడమే కాకుండా బెల్లీ ఫ్యాట్ నిర్మూలనకు దోహదపడు తుంది. మధుమేహం నియంత్రణకు కూడా ఈ విత్తనాలు ఉపయోగకరంగా ఉంటాయి.

# కీళ్లు నొప్పులతో బాధపడుతున్నారా



నిలబడలేకపోవడం, నడవలేకపోవడం, కీళ్లు పట్టేయడం వంటి సమస్యలు ఉన్నవారు మన చుట్టుపక్కల లభించే పారిజాత ఆకులతో చెక్ పెట్టవచ్చు. పారిజాత వృక్షాన్ని దైవ వృక్షంగా చెబుతుంటారు. సాధారణంగా నేలపై రాలిన పూలు పూజకు శ్రేయస్కరం కాదని అంటారన్నది తెలిసిన విషయమే కదా. కానీ పారిజాత వృక్షం నుండి రాలిన పువ్వులు మాత్రమే కింద పడినా పూజకు ఉపయోగపడతాయి. దీని వెనుక ఒక పురాణం కూడా ఉంది. అది పక్కన పెడితే... కీళ్ల నొప్పులను తగ్గించడంలో పారిజాత ఆకులు ఎలా ఉపయోగపడ తాయో తెలుసుకుందారి.

కొద్ది దూరం నడవగానే మోకాళ్లు నొప్పి పెడుతున్నాయా ? అయితే అది ఆర్థరైటిస్ సమస్య కావచ్చు. ఇది సీరియస్ అయితే నడిచే పరిస్థితి కూడా ఉండదు. అందుకు ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఒక్కసారి ఆర్థరైటిస్ (కీళ్ల నొప్పులు) మొదలైతే.. ఆ సమస్య వెంటాడుతూనే ఉంటుంది. దానిని నివారించ డం చాలా ముఖ్యం. ఆర్థరైటిస్ కి వయసుతో సంబంధం లేదు. ఇప్పుడు టీనేజర్లకు కూడా సరైన ఆహారం తీసుకోవడం వల్ల కీళ్లనొప్పులు వస్తున్నాయి. కీళ్ల నొప్పుల్లో చాలా రకాలు ఉన్నప్పటికీ, లక్షణాలు ఒకే విధంగా ఉంటాయి. కీళ్లనొప్పులు, ఎము కల నొప్పులు, ఎక్కువసేపు నిలబడలేక పోవడం, నడవలేకపోవడం, బ్యాలెన్స్ కొల్పోతూ ఉండేవారు, కీళ్లు పట్టేయడం వంటి సమస్యలు ఉన్నవారు మన చుట్టు పక్కల లభించే పారిజాత ఆకులతో ఆ సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

6-7 పారిజాత ఆకులను తీసుకుని.. వాటిని శుభ్రంగా కడిగి మెత్తగా పేస్ట్ చేయాలి. ఈ పేస్ట్‌ను ఒక గ్లాసు నీళ్లలో మిక్స్ చేసి ఓ గిన్నెలో పోయాలి. సగం గ్లాసు వచ్చేవరకు బాగా మరిగించాలి. ఆ కషాయాన్ని రాత్రిపూట అలానే ఉంచి.. మరుసటి రోజు ఉదయం మేల్కొన్న వెంటనే తాగాలి. ఇలా నెల రోజుల పాటు చేస్తే కీళ్ల నొప్పులు తగ్గుతాయి. పారిజాత ఆకుల్లోని జిగురు కషాయం ద్వారా శరీరంలోకి వెళ్లి అరిగిపోయిన మోకాలి కీళ్లపై పనిచేస్తుంది. ఇది కీళ్ల నొప్పుల నుండి కొంత ఉపశమనం కలిగిస్తుంది. అలాగే కొబ్బరినూనెలో 5-6 చుక్కల పారిజాత నూనె వేసి.. కీళ్ల నొప్పులు ఉన్నచోట కాసేపు మసాజ్ చేయాలి. ఇలా కొన్ని రోజులు చేస్తే నొప్పులు తగ్గుతాయి.

**పారిజాత ఆకుల కషాయం వల్ల మరికొన్ని లాభాలు:**

మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులపై పోరాడేందుకు కావాల్సిన శక్తి లభిస్తుంది. జలుబు, దగ్గు, ఆస్తమా సమస్యలను నుంచి స్వాంతన లభిస్తుంది. యాంటీ అలర్జిక్, యాంటీ వైరల్, యాంటీ బాక్టీరియల్‌గా పనిచేస్తూ.. ఇన్‌ఫెక్షన్లు ఎదుర్కొనేందుకు సాయపడుతుంది. శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఒత్తిడి తగ్గడంతో.. మలబద్దకం అనేదే ఉండదు. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అసిడిటీ, వికారం వంటి వాటిపై మంచిగా పనిచేస్తుంది.

# వెల్లుల్లి అనేక వ్యాధులకు దివ్య ఔషదం



భారతీయుల వంటల్లోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా వెల్లుల్లికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. నోటి వ్యాధులకు వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. షుగర్ వ్యాధి గ్రస్తులకు వెల్లుల్లి దివ్య ఔషదం. మధుమేహగ్రస్తుల రక్తంలో చక్కెరస్థాయిలను నియంత్రిస్తుంది. వెల్లుల్లి మొత్తం శరీరంలోని 22 రాగాల వ్యాధులనుంచి రక్షణ ఇస్తుందని ప్రాచీన కాలం నుంచి ఉన్న నమ్మకం.

అతి ప్రాచీనమైన ఆయుర్వేద గ్రంథాలలో వెల్లుల్లి ప్రస్తావన ఉంది. వెల్లుల్లిలో అనేక పోషకాలు ఉంటా యి. ఔషధ గుణాలు ఉంటాయి. అందువల్ల వెల్లుల్లి మనల్ని ఆరోగ్యం గా ఉంచుతుంది. అయితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు పొందాలంటే వెల్లుల్లిని ఏ విధంగా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..

రోజూ పరగడుపునే రెండు వెల్లుల్లి రెబ్బలను నేరుగా నమిలి తినవచ్చు. పరగడుపున వెల్లుల్లి రసం కూడా తాగవచ్చు. ఇలాగే వెల్లుల్లి రెబ్బలు 4 తీసుకుని వాటిని కాల్చి తినవచ్చు. పెనం మీద కొంచెం నెయ్యి వేసి.. అందులో వెల్లుల్లి వేయించి తినవచ్చు. వెల్లుల్లి కషాయంలా చేసుకుని కూడా తీసుకోవచ్చు. 2 వెల్లుల్లి రెబ్బలు తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీటిని రోజుకు 2 సార్లు కప్పులు తాగవచ్చు.

ఇలా వెల్లుల్లిని తీసుకుంటే అనేక ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. హైబీపీ నియంత్రణలోకి వస్తుంది. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది.

చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.ముఖ్యంగా వెల్లుల్లి లివర్ని ను ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక లివర్ సమస్యలున్నావారు వెల్లుల్లి తింటే ఎంతో మేలు. వెల్లుల్లిని తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి.

ఇక వెల్లుల్లి తినలేమనుకునేవారికి టాబ్లెట్స్ రూపంలో కూడా మార్కెట్ లో లభిస్తున్నాయి. వైద్య సూచనలను అనుసరించి ఆ టాబ్లెట్స్ ను మోతాదులో తీసుకోవాలి. రోజూ తినే ఆహారంలో వెల్లుల్లిని ఏదొక రూపంలో తీసుకోండి.. ఆరోగ్యంగా జీవించండి.

# మాడిన వంటపాత్రలు కూడా తళతళా మెరవాలంటే!



మీ వంటింట్లో ఇప్పటికే చాలాసార్లు వంటపాత్రలు మాడిపోయి ఉంటాయి కదూ. స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే పిల్లలకు టిఫిన్, లంచ్, స్నాక్స్.. ఆఫీసుకెళ్లే భర్తకు లంచ్ హడావిడిగా వంట చేయడంలో ఇలా జరగడం కామన్. ఇక మీరు కూడా ఆఫీసుకెళ్లే గృహిణి అయితే.. ఆ మాడిపోయిన వంటపాత్రను కడిగేసరికి చేతులు అరిగిపోతాయ్. ఒక్కోసారి స్టవ్ పై పాలు పెట్టి మరిచిపోతే.. అవి కూడా మాడిపోతాయ్.

అంతేనా.. పాలు జస్ట్ పొంగినా.. అవి గిన్నె అంచులవద్ద ఆగిపోయి.. స్టవ్ నుంచి వచ్చే మంటకు గిన్నెకే అంటుకుపోయి మాడిన మచ్చల్లా ఉంటాయి. ఎంత సబ్బు వాడినా.. టీవీల్లో చూపించే యాడ్స్ లో వచ్చే లిక్విడ్ లు వాడినా.. ఇలా తోమగానే.. అలా మెరిసిపోవడం అనేది ససేమిరా జరగదు. మాడిన వంటపాత్రలను క్లీన్ చేయడానికి పెద్ద యుద్ధమే చేయాలి. ఆ కష్టం ఎలా ఉంటుందో.. గృహిణులకు బాగా తెలుసు. అందుకే మీ కష్టాన్ని తగ్గించేందుకు మాడిన పాత్రల్ని ఈజీగా శుభ్రం చేసే ఓ చిట్కా తీసుకొచ్చాం. ఇందుకోసం పెద్దగా ఖర్చు కూడా చేయనక్కర్లేదు.

**ఇలా తయారు చేయండి:** ఒక గిన్నెలో ఒక కప్పు లిక్విడ్ డిటర్జెంట్ తీసుకుని.. అందులో అదే కప్పు మోతాదులో నీరు పోయాలి. ఇప్పుడు అందులోనే 2 టేబుల్ స్పూన్ల ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ వంటసోడా వేసి బాగా కలిసేలా కలపాలి. ఈ మిశ్రమంలో పాత్రలు తోమే పీచును ముంచి.. మాడిన వంటపాత్రలను కడిగితే.. వాటికి అంటుకున్న మాడు అంతా ఇట్టే వదిలిపోయి కొత్తపాత్రలు వలే తళతళ మెరుస్తాయి.

**టాయిలెట్స్ కూడా శుభ్రం చేసుకోవచ్చు:**

అలాగే ఈ లిక్విడ్ తో సింక్, జిడ్డు పట్టిన స్టవ్ ను కూడా ఈజీగా శుభ్రం చేసుకోవచ్చు. టాయిలెట్ ను శుభ్రం చేసేందుకు కూడా ఈ లిక్విడ్ ను వాడొచ్చు. మనం తయారు చేసుకున్న ఈ లిక్విడ్ తో టాయిలెట్ ను కడిగితే.. దానిపై పసుపు పచ్చగా పేరుకున్న మరకలు పోయి తెల్లగా వస్తుంది. ఇంకెందుకు ఆలస్యం వెంటనే ఈ చిట్కా ఉపయోగించి మాడిన మీ వంటపాత్రల్ని ఈజీగా శుభ్రం చేసుకోండి.

# జాంకాయలు ఎప్పుడు ఏ సమయంలో తింటే మంచిది



ప్రకృతిలో లభించే వివిధ రకాల పండ్లలో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. బొప్పాయి, జామ, ఆరెంజ్, ఆపిల్, బత్తాయి, నిమ్మ, దోసకాయ, పుచ్చకాయ, అరటి, సపోటా, మామిడి ఇలా ఎన్నో రకాల పండ్లను ఇవ్వడం ద్వారా ప్రకృతి మన ఆరోగ్యానికి కారణమయ్యే అన్ని రకాల పోషకాల్ని ఇస్తుంటుంది. వీటిలో ప్రధానమైంది జామ కాయలు.

జాంపండు లేకా జాంకాయలు నిస్సందేహంగా ఆరోగ్యానికి చాలా మంచివి. ఎందుకంటే కొన్ని రకాల పండ్లకు దూరంగా ఉండాల్సిన మధుమేహం వ్యాధిగ్రస్తులు కూడా జాంకాయలు తినడం చాలా మంచిది. జాంకాయల్లో ఉండే అద్భుతమేంటంటే తినే సమయాన్ని బట్టి దాని విలువ మారుతుంటుంది. ఆశ్చర్యంగా ఉన్నా ఇదే నిజం. జాంకాయలు ఉదయం పూట తింటే కలిగే ప్రయోజనాల విలువ బంగారంతో సమానం. అదే మధ్యాహ్నం తింటే కలిగే ప్రయోజనాల విలువ వెండితో సమానం. ఇక రాత్రి వేళ తింటే కలిగే ప్రయోజనాల విలువ బ్రాంజ్ తో సమానమంటారు. అంటే ఉదయం తినడం అన్నింటికంటే అద్భుతమైంది. ఉదయం పూట తినడం వల్ల చాలా ప్రయోజనాలున్నాయి.

జాంకాయలు లేదా జాంపళ్లు కడుపుకి చాలా మంచిది. జీర్ణ సంబంధిత సమస్యలుంటే తొలగిపోతాయి. రోజూ ఉదయం పూట తింటే ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ కారణంగా మధుమేహం వ్యాధిగ్రస్థు లకు ప్రయోజనం కలుగుతుంది. రోజూ జాంకాయలు తింటే బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి. ఇందులో ఐరన్ కంటెంట్ ఎక్కువ. అందుకే ఎనీమియా లోపముండేవాళ్లు రోజూ జాంకాయలు తింటే చాలా మంచిది. అన్నింటికంటే ముఖ్యంగా ప్రోస్టేట్ కేన్సర్ ముప్పు తగ్గుతుంది. శరీరంలో కణితి ఏర్పడే ప్రక్రియను ఆపగలుగుతుంది. జామలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్య పోతుంది. అదే సమయంలో ఇమ్యూనిటీ బలపడుతుంది.

తెల్లజామ కంటే ఎర్ర జామలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందుకే రోజూ ఇవి తినడం అలవాటు చేసుకుంటే చర్మ సంబంధిత సమస్యలు దూరమౌతాయి. ఎర్రజామ కేన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇక వీటన్నింటికీ తోడు రోజూ జాంకాయలు తింటే పంటి సంబంధింత సమస్యలు, చిగుళ్ల సమస్యలకు మంచి పరిష్కారం లభిస్తుంది. పంటి సమస్యలను, చిగుళ్ల సమస్యల్ని జాంకాయలు అద్భుతంగా తగ్గించగలుగుతాయి. జాంకాయలే కాదు..లేత జామాకులు కూడా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తాయి.

# షుగర్ పేషెంట్లు వద్దనుకున్నా పదే పదే స్వీట్లు ఎందుకు తింటారు?




డయాబెటిస్.. ఇప్పుడు ఈ పేరు వినని భారతీయుడు ఉండడు. ఈ పేషెంట్ లేని ఇల్లు కూడా లేదు. ప్రపంచంలోనే చైనా తర్వాత అత్యధికంగా డయాబెటీస్ రోగులున్న దేశం మనది. మన దేశంలో 10 కోట్లమందికి పైగా డయాబెటీస్‌తో బాధపడుతున్నారు. ఏకంగా 3 కోట్ల మందికి డయాబెటీస్ సోకింది. ప్రపంచంలో సుమారు 14 కోట్లమంది రోగులతో చైనా మొదటి స్థానంలో ఉండగా పది కోట్ల మంది షుగర్ పేషెంట్లతో ఇండియా రెండో స్థానంలో సుమారు మూడున్నర కోట్ల మంది రోగులతో పాకిస్తాన్ మూడో స్థానంలో ఉంది.

ఇవన్నీ ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు కనికట్టు చేసేవే అనుకుందాం. కానీ వాస్తవం ప్రతి ఇంట్లోనూ కనిపిస్తునే ఉంది కదా గడిచిన పదేళ్లలో ప్రతి ఇంట్లోనూ దాదాపు ఓ డయాబెటిస్ పేషెంట్ కనిపిస్తున్నారు. మన గల్లీలో, మన ఊళ్లో, మన జిల్లా కేంద్రంలో డయాబెటిస్ స్పెషలిస్ట్ పేరుతో ఎంత మంది కొత్త డాక్టర్లు తయారయ్యారు. షుగర్ వ్యాధికి ప్రత్యేకం అంటూ ఎన్ని కొత్త ఆస్పత్రుల బోర్డులు పెరిగాయి. ఫేస్ బుక్, యూట్యూబ్, ఇన్ స్టాలలో .. ఇది తినండి.. అవి తినండి.. ఈ గింజలు మంచివి.. ఆ ఆకులు మంచివి.. అంటూ ఎంత మంది ఉచిత సలహాలిచ్చేవాళ్లు పెరిగారు..? ఇవన్నీ చూసిన తర్వాతైనా ఆ లెక్కలు మనం నిజమని నమ్మాల్సిందే కదా..!

షుగర్ వచ్చినంత మాత్రానా.. స్వీట్లు మానేయాలా? స్వీట్లు తినని వాళ్లకు షుగర్ కంట్రోల్‌లో ఉంటోందా..? ఈ ప్రశ్నలకు ఒక్కో డాక్టర్ ఒక్కోలా సమాధానం చెబుతారు. ఇప్పుడు పేర్లు ప్రస్తావించడం లేదు కానీ రాష్ట్రంలో ప్రముఖ వైద్యులు, పదే పదే టీవీల్లో కనిపించే పెద్ద పెద్ద డాక్టర్లలో కూడా షుగర్ పేషెంట్లు ఏం తినాలన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. సరే అసలు ఈ షుగర్ పేషెంట్లకు పదే పదే ఎందుకు తీపి పదార్థాలు తినాలనిపిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని ఒట్టేసుకున్నా సరే ఎందుకు పదే పదే ఆ ఒట్టును గట్టు మీద పెట్టేస్తుంటారు..? దీనికి చాలా శాస్త్రీయ కారణాలున్నాయి.

**1. బ్లడ్‌లో షుగర్ లెవెల్స్ బాగా తగ్గితే..**

కేవలం మనిషికి మాత్రమే కాదు. అన్ని జీవులకు శక్తినిచ్చే వనరుల్లో చక్కెర పాత్ర కీలకం. అలాంటిది శరీరంలోని రక్తంలో చక్కెర నిల్వలు బాగా పడిపోయినప్పుడు స్వీట్లు, చాక్లెట్లు, ఇతర కార్బోహైడ్రేట్లతో కూడిన తక్షణ ఎనర్జీ ఇచ్చే ఆహార పదార్థాలను మన శరీరం కోరుకునే అవకాశం ఉంది. ఎందుకంటే, అవి తక్షణం, తేలికగా శరీరానికి శక్తిని అందిస్తాయి .

**2. డోపమైన్, సెరోటోనిన్ పడిపోవడం..**

డోపమైన్.. మన మెదడులోనూ, శరీరంలోనూ కీలక పాత్ర పోషించే ఒక నాడీ ప్రసారిణి. ఇది మెదడుకు ఉత్సాహాన్ని, సంతృప్తిని, ఉత్తేజం వంటి ఫీలింగ్స్‌ని ఇస్తుంది. సీట్లు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల అవి మరింత డోపమైన్ విడుదలయ్యేలా చేసి ఓ రకంగా తీపి పదార్థాలను తినడంలో ఎంజాయ్ చేసేలా చేస్తుంది. దీంతో మరిన్ని సీట్లు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే పదార్థాలను తినాలనుకుంటారు డయాబెటీస్ రోగులు. కార్బోహైడ్రేట్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలను పురుషులతో పోలిస్తే, మహిళలకు ఎక్కువగా తినాలనిపిస్తుంటుంది.

**3. ఒత్తిడి పెరగడం**

ఒత్తిడి, విసుగు, భావోద్వేగ స్థాయిలు పెరగడం వంటి కారణాలు కూడా డయాబెటీస్ రోగుల్ని తీపి ఆహార పదార్థాలను ఎక్కువగా తినేలా ప్రోత్సహిస్తాయి. ఒత్తిడిని కలిగించే హార్మోన్ కార్టిసాల్ ముఖ్యంగా తియ్యటి ఆహార పదార్థాలను తినేలా చేస్తుంది. దీర్ఘకాలికంగా ఉండే ఒత్తిడి, హై కేలరీలు ఆహారంలో కలిసినప్పుడు తియ్యటి ఆహార పదార్థాలను ఎక్కువగా తినాలపిస్తుంది. అందుకే ఒత్తిడి ఎక్కువగా ఉన్న వారు తమకు తెలీకుండానే ఎక్కువగా స్వీట్లను తింటూ ఉంటారు. ఫలితంగా బరువు కూడా పెరుగుతుంటారు.

**4. స్వీట్లు తినాలనిపించినప్పుడు ఏం చెయ్యాలి ?**

కచ్చితంగా సమతుల ఆహారం తీసుకునేందుకు ప్రాధాన్యమివ్వాలి. మీ భోజనంలో సరైన ప్రొటీన్లు ఉండేలా చూసుకోవాలి. ఇవి మీ కడుపు నింపడమే కాదు. చక్కెర, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తినడాన్ని నియంత్రిస్తాయి.

**ప్రతి భోజనంలో 20 నుంచి 40 గ్రా. ప్రొటీన్లు తప్పనిసరి**

అలాగే వయోజనులు తమ ప్రతి భోజనంలో 20 నుంచి 40 గ్రాముల మధ్యలో ప్రొటీన్లు ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా అల్పాహారం, మధ్యాహ్న భోజనంలో ప్రొటీన్లు ఉండాలి. కండరాల ఆరోగ్యానికి శరీర బరువులో ప్రతి కేజీకి కనీసం 0.8 గ్రాముల ప్రొటీన్లను ప్రతి రోజూ తీసుకోవాలి. ఫైబర్ అత్యధికంగా ఉన్న కూరగాయలు, తృణధాన్యాలను తినాలి. ఇవి రక్తంలో మీ చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఉదాహరణకు బ్రోకోలి, క్వినోవా, బ్రౌన్ రైస్, ఓట్స్, బీన్స్ వంటివి తినాలి. ప్రాణాయామం, యోగ లేదా గట్టిగా శ్వాస తీసుకోవడం వంటి విధానాల ద్వారా ఒత్తిడి స్థాయిలను నియంత్రించుకోవాలి. ఆహార పదార్థాల విషయంలో శ్రద్ధగా ఉండటం, నెమ్మదిగా తినడం, శరీర స్పందనలకు అనుభూతి చెందడం వంటివి రోజూ తీసుకునే కేలరీలను, కార్బోహైడ్రేట్స్ తినాలనే కోరికను, ఒత్తిడి వల్ల కలిగే కోరికను తగ్గించుకోవచ్చు.

సరైన సమయానికి నిద్రపోవాలి. ప్రతి రోజూ కనీసం 7 గంటలకు తగ్గకుండా నిద్రపోవాలి. నిద్ర సరిగ్గా లేకపోతే కూడా హార్మోన్లు ప్రభావితమై, ఆకలి, తినాలనే కోరిక విషయంలో నియంత్రణ కోల్పోతాం. ఆరోగ్యకరమైన ఆహారం తినాలనుకున్నప్పుడు లేదా బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు తీపి, ఉప్పు, కార్బోహైడ్రేట్ లాంటి పదార్థాలు తినాలనే కోరికను అధిగమించడం పెద్ద సవాలుతో కూడిన అంశమే. కానీ తప్పదు ఆ సవాల్ స్వీకరించి తీరాల్సిందే. అయినా సరే మీ ప్రయత్నానికి అవాంతరాలు ఎదురవుతునే ఉంటాయి. కానీ తప్పదు సహనంతో ఉంటూ మిమ్మల్ని మీరు నియంత్రించుకొని తీరాల్సిందే.

## వైభవంగా హరే రామ హరే కృష్ణ అర్థ ఏకాహం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెంలో ఉన్న శ్రీ గౌరీ పంచాయతన దేవాలయ శ్రీ గీతా మందిరంలో ఫాల్గుణమాసం ఏకాదశి సందర్భంగా కృష్ణ మందిరంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి, మహిళా భక్తులచే హరే రామ హరే కృష్ణ నామ అర్థ ఏకాహం ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. ప్రతినెల ఏకాదశి రోజున అర్థ ఏకాహం, అన్న సమారాధన జరుగుతుందని ఆలయ ప్రతినిధులు తెలియజేశారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గౌరీ పంచాయతన దేవస్థానం అధ్యక్షులు కర్రిసన్యాసినాయుడు కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడుజగదీష్, శ్రీ గౌరీ గీత మందిర ప్రతినిధులు వేగి సత్యవతి, ఆడారి లక్ష్మి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్సవంగా నూకాంబిక అమావాస్య జాతర





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక నూకాంబిక అమ్మవారి కొత్తఅమావాస్య జాతరను రాష్ట్రస్థాయి ఉత్సవంగా నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు.. ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడంలో భాగంగా నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనను ఆశీర్వదించారు .. తీర్థ ప్రసాదాలు అందజేశారు. .81 వ వార్డు కార్పొరేటర్ కొణతాల భాస్కరరావు నూకాంబిక ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ఆయనను మర్యాదపూర్వక కలిసి స్వాగతం పలికారు.. జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం స్థానిక విలేకరులతో శ్రీనివాస కళ్యాణ మండపంలో ఆయన మాట్లాడారు.. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు.. వచ్చిన వెంటనే కొత్త అమావాస్య ఉత్సవాలను రాష్ట్రస్థాయి ఉత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఆలయానికి తీసుకురావడం జరుగుతుంద న్నారు.. ఈ ప్రాంత ఇలవేల్పు అయిన నూకాంబిక అమ్మవారు అందరికీ ఆరాధ్యదైవం అన్నారు. వారి మనోభావాలకు అనుగుణంగా తెలంగాణలో బతుకమ్మ ఉత్సవాలను రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తున్నట్లు గానే నూకాంబిక అమ్మవారి ఉత్సవాలను కూడా రాష్ట్రస్థాయి ఉత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.. జిల్లా కేంద్రంగా ఏర్పడిన అనకాపల్లి తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో కళ్యాణ మండపం నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. అలాగే ఒక యాడాది నంది ఉత్సవాలు అనకాపల్లిలో తప్పనిసరిగా నిర్వహించేందుకు తగిన చొరవ కృషి చేస్తానని రామకృష్ణ ప్రకటించారు.

## ఈనెల 21 నుండి 23 వరకు నూకాంబికా అమ్మవారి దర్శనాలు నిలిపివేత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయినా అనకాపల్లి శ్రీ నూకాంబిక వారి కొత్త అమావాస్య జాతర పురస్కరించుకొని ఆలయ సాంప్రదాయ ప్రకారం బాలాలయంలో ఉన్న అమ్మవారికి రంగులు వేయడం ఆనవాయితీగా వస్తోందని ఈ కారణంగా ఈనెల 21 నుండి 23 వరకు అమ్మవారి దర్శనం నిలిపివేయబడుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి బండారు ప్రసాద్ తెలిపారు. అయితే అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకునే భాగ్యం ఉంటుందని ఆయన అన్నారు. ఈనెల 24వ తేదీన అమ్మవారి పునర్ దర్శనం ఉంటుందని ఆయన అన్నారు అదేరోజు సాయంత్రం 6 గంటలకు కొత్త అమావాస్య సందర్భంగా ఘటాల చాటు కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా ధ్వజారోహణం కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దేవుని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి సందర్భంగా బుధవారం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ధ్వజారోహణం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారికి సుప్రభాత అర్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయంఈవో టి రాజ సులోచన, ఆలయ అర్చకులు పులఖండం విజయ బాబు, పులఖండం గిరిబాబు, ప్రసాదబాబు ,రాజేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం అంతా మారుమోగిపోయింది.

## ఫోన్ మాట్లాడుతూ రైలెక్కితే.. జైలుకే



ఫోన్ చూస్తూ, మాట్లాడుతూ రైలు ఎక్కినా, దిగినా జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధిస్తామని రైల్వే అధికారులు హెచ్చరిస్తున్నారు. అలాగే రైల్వే ట్రాక్స్పై సెల్ఫీలు తీసుకున్నా జైలు శిక్ష తప్పదని చెబుతున్నారు. పట్టాల వెంబడి రీల్స్, షార్ట్ ఫిల్మ్లు, ప్రీ వెడ్డింగ్ షూట్లు, ఫొటోగ్రఫీలు తీసుకుంటే కటకటాల్లోకి వెళ్లాల్సిందేనని పేర్కొంటున్నారు. నిషేధ ఆజ్ఞలను పాటించాలని అధికారులు కోరుతున్నారు.

## ఉగాదిలోగా మొదటి విడత ఎన్నికల ప్రచారం పూర్తి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అసెంబ్లీ నియోజకవర్గంలో ఉగాది లోగా మొదట విడత ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేస్తానని జనసేన టిడిపి తెలుగుదేశం బిజెపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు ..స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మూడు పార్టీల నేతలను సమన్వయ పరుచుకుని గ్రామ. బూత్ .పట్టణ నియోజకవర్గస్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఆ ప్రక్రియ ప్రారంభమైం దన్నారు. వారి ఆధ్వర్యంలో ప్రచారం పూర్తిస్థాయిలో చేపట్టడం జరుగుతుందన్నారు. అనకాపల్లి మండలం. అనకాపల్లి పట్టణంలోని ఐదు వార్డులతో పాటు కసింకోట మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు ఎన్నికలు నిబంధనలు ఉల్లంగించిన అధికారులపై వాలంటీర్ల పై సచివాలయ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఫోటోలు తీయాలన్నారు. అవి రాష్ట్ర కేంద్ర ఎన్నికల కమిషన్లకు పంపించడం జరుగుతుందన్నారు ఎవరు ఎటువంటి అక్రమాలకు పాల్పడిన సహించేది లేదన్న హెచ్చరించారు .అలాగే మాజీ ఎమ్మెల్యే టీడీపీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ అనకాపల్లి అసెంబ్లీ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ద నాగ జగదీష్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు. మల్ల సురేంద్ర .బి ఎస్ ఎం కె జోగి నాయుడు జనసేన నాయకులు శ్రీరామదాసు గోవిందా. తాడి రామకృష్ణ దూలం గోపి మళ్ల శ్రీను బిజెపి నాయకులు కొణతాల అప్పలరాజు కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో భరత్ కుటుంబ సభ్యులు గడపగడపకు ఎన్నికల ప్రచారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ కోరారు. బుధవారం భరత్ , సతీమణి నివేదిత సమేతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ. ఎస్ పేట గ్రామం లో గడపగడపకు వెళ్లిఫ్యాన్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్ర పురోగతికి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా తిరిగి చేసేందుకు ప్రతి కార్యకర్త దీక్షతో పనిచేయాలని కోరారు. విద్యా ఉద్యోగ అవకాశాలు యువతకు కల్పించే సమర్థవంతమైన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం మాత్రమేనని ఆయన తెలిపారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతిగా భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ మలసాల ధనమ్మ, వైసిపి నాయకులుమలసాల కిషోర్, పలకా రవి, బొడ్డేడ శివ, కాండ్రేగుల రాము, స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సిఎం జగన్ ఓటమే ధ్యేయం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓటమి ధ్యేయంగా పని చేస్తాము అని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి ముత్యాల రావు పేర్కొన్నారు. ఆమె బుధవారం డాబా గార్డన్స్ లో గల వి జే ఎఫ్ ప్రేస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సంఘం ద్వారా గత మూడున్నరెల్లుగా అందోలనలు చేసాము అని గుర్తు చేశారు.

రాజకీయాలకు అతీతంగా అసెంబ్లీ ముట్టడి చేశాము. ఇక మీదట గ్రామాల్లో ఇంటింటి కి వెళ్లి సర్పంచులు, ప్రజలకు జరిగిన అన్యాయం వివరిస్తాము. ఒక పద్దు కింద రూ.నాలుగు వేల కోట్లు నిధులు బకాయి పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం మీద 8,629 కోట్లు బకాయి వున్నారు అని తెలిపారు. అన్ని జిల్లా కలెక్టరేట్ ల వద్ద ఆందోళన లు చేసాము. సంఘం ఆధ్వర్యంలో 16 డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తున్నాము

సంఘం జిల్లా అ ధ్యక్షుడు చింత కాయల ముత్యాల రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో12 వేల 918 గ్రామ పంచాయితీలు వున్నాయి అని తెలిపారు . రాష్ట్రంలో 2021 లో సి ఎం జగన్ సచివాలయం వ్యవస్థ పెట్టి వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారు. ఇది పంచాయతీ రాజ్ వ్యవస్థ కి పూర్తి విరుద్ధం అని విచారం వ్యక్తం చేశారు. 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా సర్పంచ్ లకు అధికారాలు పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్రంలో 8 వేల కోట్ల రూపాయల నిధులు నవరత్నాలకు మల్లింపు చేశారు అని మండి పడ్డారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పడక వీధి లైట్లు వెలగక, అభివృద్ధి పనులు జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వచ్చే ఎన్నికల్లో సర్పంచుల డిమాండ్లను పరిష్కరించే రాజ కీయ పార్టీ లకే మద్దతు ఇస్తాము అని స్పష్టం చేశారు.

ఛాంబర్ ఉపాధ్యక్షుడు వాన పల్లి ముత్యాల రావు మాట్లాడుతూ, కేంద్ర నిధులు రాష్ట్ర ప్రభుత్వం పథకాలకు మళ్లింపు చేస్తున్నారు. తమ 16 డిమాండ్లను మేని ఫెస్టో లో పొందుపర్చిన పార్టీలకే మద్దతు ఇస్తామని తెలిపారు. ముఖ్య మంత్రి జగన్ ఓటమి ధ్యేయంగా పని చేస్తాము అని హెచ్చరించారు.

మీడియా సమావేశంలో సంఘం ప్రతినిధులు సోమేశ్వర రావు, అప్పల రాజు, అమ్మోరు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో ఘనంగా శోభన్ బాబు వర్ధంతి కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని విజయరామరాజుపేటలో బుధవారం ఆంధ్రుల అందాల నటుడు శోభన్ బాబు 16 వర్ధంతి కార్యక్రమం ఆల్ ఇండియా శోభన్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులుముగడ అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా శోభన్ బాబు చిత్రపటానికి విజయ రామ రాజుపేట గ్రామ కమిటీ పెద్దలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ వినీలాకాశంలో ఆంధ్రుల అందాల నటుడిగా పేరుగాంచిన నటుడు శోభన్ బాబు మాత్రమే అని కొనియాడారు. సాంఘిక జానపద పౌరాణిక సినిమాలలో వైవిధ్యమైన పాత్రల పోషించి ప్రేక్షకుల అభిమానాన్ని పొందిన నటుడని అన్నారు. క్రమం తప్పకుండా శోభన్ బాబు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్న శోభన్ బాబు వీరాభిమాని ముగడ అప్పారావును ఈ సందర్భంగా వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో. పలకా రాము, ఆళ్ల శివరామ సత్యనారాయణ, కొయిలాడ జగప్పారావు, పిల్లా శ్రీను, పిట్ల రాజు, ఒమ్మి రాము, ఆడారి జగ్గారావు పిల్లా సూర్యనారాయణ, పి రమణమూర్తి, పెట్ల సూర్యారావు, ఆళ్లసూర్య రామకృష్ణ, పసుపులేటి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న డిఐజి విశాల్ గున్ని, ఎస్పీ మురళి కృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రసిద్ధి చెందిన నక్కపల్లి,ఉపమాక వేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ విశాల్ గున్ని , జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎస్పీ మురళీకృష్ణ బందోబస్తు ఏర్పాట్లు గురించి డీఐజీ కి వివరించారు. డీఐజీ విశాల్ గున్ని ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, స్వామివారి ఊరేగింపు సమయంలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భద్రతాపరమైన సూచనలు చేశారు. ఎస్పీ వెంట నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.అర్.అర్.మోహన్, నక్కపల్లి ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ఎంపీ సీటు బీజేపీ అభ్యర్థికే ఇవ్వాలి: రవీంద్ర రెడ్డి

బొప్పుడి వద్ద జరిగిన ప్రజాగర్జనకు లక్షలాది ప్రజలు స్వచ్ఛందంగా హాజరు కావడం గొప్ప విశేషం అని విశాఖ బీజేపీ పార్లమెంట్ అధ్యక్షులు రవీంద్ర రెడ్డి అన్నారు.

పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మోడీ , చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ ఒకే వేదిక మీద కనపడగానే 2014 లో ఎన్డీఏ కి వరించిన విజయం మించిన విజయం 2024లో తథ్యం.

మోడీ సంకల్పించిన వికసిత భారత్ లో భాగంగా వికసిత ఆంధ్రప్రదేశ్ కావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ అవశ్యం.

ఉత్తరాంధ్ర రాష్ట్ర అర్థిక రాజధానిగా, రాయలసీమ ఎలెక్ట్రానిక్ మరియు ఆటోమొబైల్ తయారు రంగ రాజధానిగా రాబోయే ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ లో రూపుదిద్దుతుంది.

వైజాగ్ రైల్వే జోన్ ఏర్పాటుకు అవసరమైన 52 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వెంటనే నిర్మాణం సాధ్యం అవుతుంది.

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా బొప్పిడి సభకు సమీపంలో నిర్మించిన ఎయిమ్స్, ఆచార్య రంగా వ్యవసాయ యూనివర్సిటీ తో పాటు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్ని సంస్థలు, విద్యాలయాలను ప్రస్తావించడం ద్వారా ప్రజలకు ప్రధాని మోడీ వాస్తవాలను ఆవిష్కరించారు. పేదలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఆంధ్ర ప్రదేశ్ లో గరీబ్ కళ్యాణ్ అన్న యోజన 2.67 కోట్ల మంది, పీఎం అవాస్ యోజన ద్వారా 25 లక్షల గృహాలు, 1.57 కోట్ల అయుష్మాన్ భారత్ కార్డులు, జల్ జీవన్ మిషన్ ద్వార 95 లక్షల గ్రామీణ గృహాలకు కుళాయి ద్వారా సురక్షిత త్రాగు నీరు అందించే లక్ష్యం, 50 లక్షల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి క్రింద సంవత్సరానికి 6000 రూపాయలతో పాటు ప్రతి ఎరువు బస్తా పైన 2000 రూపాయల సబ్సిడీ కోసం ఆంధ్ర ప్రదేశ్ కి సంవత్సరానికి 15 వేల కోట్ల రూపాయిలకు పైగా భారం కేంద్రం మోస్తుంది. జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద ఆంధ్రప్రదేశ్ కి సంవత్సరానికి 16 వేల కోట్ల రూపాయిలకు పైగా భారం కేంద్రం మోస్తుంది. ప్రస్తుతం రాష్ట్రానికి కేంద్రం నుండి 80 నుండి 85 వేల కోట్ల రూపాయలు వరకు కేంద్ర పన్నులలో భాగం, గ్రాంట్లు , వివిధ పథకాల క్రింద రాష్ట్రానికి సహాయం అందుతున్నాయి ఇప్పటికే దేశంలో అత్యధిక " లాక్ పతి దీదీ " లు 13.65 లక్షలు తయారు కావడం, పీఎం విశ్వకర్మ యోజన క్రింద దాదాపు 2 లక్షల మంది రిజిస్టర్ కావడం, వీధి వ్యాపారుల కోసం " పీఎం స్వనిధి " ద్వారా 4 లక్షలకు పైగా వ్యాపారులకు సబ్సిడీ రుణాలు ఇస్తుంది. రాష్ట్రంలో జాతీయ రహదారులు, రైల్వేల మౌలిక సదుపాయాలు అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి.

కేంద్రంలో ప్రభుత్వ రంగ ఆస్తుల విలువ 2014లో 9 లక్షల కోట్లు మాత్రమే నాడు నష్టాలతో నడుస్తూ ఉంటే నేడు మోడీ ప్రధాని అయ్యాక నేడు లాభాల బాటలో నడిపిస్తూ వాటి నికర ఆస్తుల విలువ దాదాపు 20 లక్షల కోట్లకు చేరుకున్నాం. ప్రధాని మోడీ హెడ్ లైన్ లో పేరు పడడం కోసం కాకుండా డెడ్ లైన్ లోపు అభివృద్ధి సంక్షేమం కోసం పని చేస్తారు

విశాఖపట్నం ఎంపీ స్థానం బీజేపీకి కేటాయించాలని కోరుతున్నాం.

2014లో విశాఖ ఎంపీ స్థానంలో బీజేపీ అభ్యర్థి గెలిచారు.. ఎంపీ సీటుతో సుదీర్ఘమైన అనుబంధం ఉందని తెలిపారు. అంతే కాకుండా విశాఖలో బీజేపీకి చాలా ప్రాధాన్యత ఉంది అందుకే టికెట్ బీజేపీ అభ్యర్థికే ఇవ్వాలని నగర అధ్యక్షులు రవీంద్ర రెడ్డి కోరారు.

ఈ సమావేశంలో బీజేపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శులు ధానేశ్వరరావు, పొలిమేర శ్రీనివాస్, వసంత వర్మ, బెడ్లపు అప్పారావు పాల్గొన్నారు.

## టెక్నీషియన్స్ అందరికీ 100% శాలరీ ఇప్పించవలసిందిగా కెజిహెచ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేజీహెచ్ సూపర్డెంట్ కు వినతి పత్రం సమర్పిస్తున్న యూనియన్ నాయకులు ఈరోజు గ్రీవెన్స్ డే సందర్భంగా 2014 నుంచి ఇప్పటివరకు జాయిన్ అయినటువంటి కాంటాక్ట్ & ఎన్‌హెచ్ఎం ల్యాబ్ టెక్నీషియన్స్ అందరికీ 100% గ్రాస్ శాలరీ ఇప్పించవలసిందిగా కింగ్ జార్జ్ హాస్పిటల్ సూపర్నెంట్ గారికి, అలాగే ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్‌కి, అదేవిధంగా విశాఖపట్నం డిఎం & హెచ్ఓకి విశాఖపట్నం జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ తరపున వినతిపత్రం సమర్పించడం జరిగింది.

# ఎంవిపి కాలనీలో ఎంపీ, ఎంవీవీ వినూత్న ప్రచారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గంలో వైసిపి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్ర మరియు ప్రచారం వినూత్న రీతిలో బుధవారం ఉదయం నెలకొంది. ఈ సందర్భంగా విశాఖ స్థానిక జీవీఎంసీ 19 వవార్డు ఎంపీపీ కాలనీ సెక్టార్ 12 లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ జయభారత్ పార్టీ వ్యవస్థాపకుడు వి.వి. లక్ష్మీనారాయణని కలిసి తమకు మద్దతు తెలపాలని ఆయనకు పార్టీ కరపత్రాన్ని ఇచ్చి అభ్యర్థించారు అర్హులకు సంక్షేమపథకాలను, అభివృద్ధిని ఏకకాలంలో జగనన్న ఆదేశాల మేరకు అర్హులకు అందించామని పార్లమెంట్ సభ్యులు, వైసీపీ,తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. విశాఖ - తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ మేరకు 66వరోజు బుధవారం ఎంవీపీ కాలనీ,లాసన్స్ బే కాలనీ,ప్రాంతాల్లో వార్డ్ వైసీపీ ఇంచార్జి సూరాడ లక్ష్మి దాస్ గారితో పాదయాత్ర నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి ఇన్చార్జ్ సూరాడ వెంకటలక్ష్మి దాస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు,పలు కార్పోరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు..

# చందనోత్సవంలో అంతరాలయ దర్శనాలు వద్దు

**సింహాచలం:** సింహాచలం క్షేత్రంలో మే 10న జరిగే చందనోత్సవానికి సంబంధించి రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఇటీవల మార్గదర్శకాలు జారీ చేశారు. ట్రస్ట్ సభ్యులతో చర్చించి ఈనెల 30వ తేదీలోపు దేవదాయశాఖ కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశించారు. చందనోత్సవం రోజు కేవలం విధుల్లో ఉన్న వైదికులకు, ఆలయ సంప్రదాయం ప్రకారం అనుమతులు ఉండేవాళ్లకు మాత్రమే అంతరాలయ దర్శనాలు కల్పించాలని, మిగతా వారికి కల్పించవద్దని పేర్కొన్నారు. చందనోత్సవం రోజు ఘాట్‌రోడ్డులో కేవలం మినీ బస్సులు మాత్రమే నడపాలని తెలిపారు. కేవలం ఘాట్‌రోడ్డులో ఒకవైపు మాత్రమే అనుమతి ఉండేలా చూడాలన్నారు. ఆరోజు విధుల్లో ఉండే స్టాఫ్‌ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే టికెట్ల తనిఖీలు, క్యూల నిర్వహణ వద్ద పోలీసులను ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనసేన బిజెపి తెలుగుదేశం అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.. నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని అనంతరం న్యూ కాలనీలోని వైశ్య సామాజిక వర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సూరే సతీష్ నివాసానికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఎన్నికల కరపత్రాన్ని అందించి రానున్న ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేస్తున్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది..అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ కడిమిశెట్టి రాంజీ సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ కడిమిశెట్టి వెంకట మహాలక్ష్మిని కలిసి ఓటును అభ్యర్థించారు ..ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ వినకోట బుచ్చిరాజు వైశ్య సామాజిక వర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# సమత కళాశాలలో మానసిక ఆరోగ్యం గురించి అవగాహన సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమత కళాశాలలో మానసిక ఆరోగ్యం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిత్య బిర్లా గ్రూప్ సైకాలజిస్ట్ వంశీమంత్రి పాల్గొన్నారు. మానసిక ఆరోగ్యం విద్య సంబంధిత ఫలితాలు, పనిలో ఉత్పాదకత, నేరాల సంఖ్య, మత్తు పానీయాలు మరియు మాదకద్రవ్యాల వినియోగం పై ఆధారపడి ఉంటుందని వంశీ తెలియజేశారు. 45 కోట్లకు పైగా ప్రజలు మానసిక దుర్బలత్వంతో వైకల్యంతో బాధపడుతున్నారని, ఒత్తిడి అనేది రెండవ అతిపెద్ద తీవ్రమైన వ్యాధిగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.బీ.ఏ హెచ్. ఓ.డి జి రమేష్, రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్, మాధవిలత, వ్యాయామ అధ్యాపకులు జి. రామకృష్ణ, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. రాజేష్ కుమార్ అధ్యాపకులు ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

## చెడ్డి గ్యాంగ్ గురించి అవగాహన కల్పిస్తున్న క్రైమ్ ఎస్ ఐ సూర్య ప్రకాష్ రావు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం సి పి ఆదేశాల మేరకు భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాల్లో చెడ్డి గ్యాంగ్ గురించి అవగాహన కలిగిస్తూ వారి ఫోటోలను అందరికీ చూపించడం జరిగింది అదేవిధంగా సైబర్ నేరాలు గురించి హెల్ప్ లైన్ నెంబర్ 1930 గురించి కూడా ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. వైజాగ్ సిటీ పరిధిలో చెడ్డి గ్యాంగ్ సంచారం చేస్తుందన్న విషయం తెలుసుకొని ప్రజలందరినీ అప్రమత్తంగా ఉంచాలని ఈ రకమైనటువంటి అవేర్నెస్ ప్రోగ్రాములు కలిగించడం జరిగింది

# రతన్ టాటా'కు ప్రతిష్టాత్మక అవార్డు

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు మీద అందించే ఈ స్మారక పురస్కారం.. సామాజిక సంక్షేమం, మానవతా దృక్పథం పట్ల అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించిన వ్యక్తులకు అందిస్తారు. ఈ అవార్డు మార్చి 15న ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో రతన్ టాటా పొందారు.

బిలియన్ల కొద్దీ విరాళాలు ఇచ్చిన పారిశ్రామికవేత్తల్లో రతన్ టాటా ఒకరు. టాటా ట్రస్ట్‌ల కింద వ్యక్తిగత స్థాయిలో లక్షల రూపాయల విరాళాలు అందించారు. రతన్ టాటా ఆరోగ్య సంరక్షణ, విద్య, గ్రామీణాభివృద్ధి సహా వివిధ రంగాలకు విరివిగా విరాళాలు అందించారు. కాగా తాజాగా ఈయన పెంపుడు జంతువుల కోసం రూ. 165 కోట్లు వెచ్చించి టాటా ట్రస్ట్స్ స్మాల్ యానిమల్ హాస్పిటల్ పేరుతో హాస్పిటల్ నిర్మించారు.

ప్రస్తుతం రతన్ టాటా.. టాటా గ్రూప్ ఎమెరిటస్ చైర్మన్‌గా ఉన్నారు. ఇప్పటికే ఈయన భారతదేశ అత్యుత్తమ పురస్కారాలైన పద్మవిభూషణ్ (2008), పద్మభూషణ్ (2000) పొందారు. కాగా ఇప్పుడు పీవీ నరసింహారావు స్మారక అవార్డును సొంతం చేసుకున్నారు.

# శ్రీ యెర్నిమాంబ అమ్మవారి దేవస్థానం నందు చలివేంద్రం ప్రారంభం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం జ్ఞానాపురం నందు శ్రీ యర్రీ మాంబా అమ్మవారి దేవస్థానం నందు భక్తులు అవసర నిమిత్తమై స్వాతి అడ్వాన్స్ డెంటల్ మెడికల్ కేర్ వారి ధన సహాయంతో డాక్టర్ ఎస్ భరత్ డాక్టర్ స్వాతి కుమారి వారి ఆర్థిక సహాయంతో సుమారు200000 విలువచేసే ప్యూర్ ఫైన్ వాటర్ ఫిల్టర్ ఎర్ని మాంబ ఆలయం నందు ఆలయ ఈఓ డివిఎస్ సురేష్ బాబా మరియు డోనార్ కుటుంబ సభ్యులైన పి ధర్మారావు ఎస్ బాలకృష్ణ తదితరులు ప్రారంభించడం జరిగినది.

భక్తుల అవసర నిమిత్తమై నిత్యం అందరికీ మంచి నీరు సరఫరా చేయాలని ఆలోచనతో ఈ యొక్క వాటర్ ఫిల్టర్ ను అందుబాటులో తీసుకొచ్చామని డాక్టర్ సతీష్ కుమార్ అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ పూజారి పులకండన శ్రీకాంత్ శర్మ యెర్నీమాంబ ఆలయ చైర్మన్ లండ రమణ ఆలయ ట్రస్టీలు మౌని వాసుపల్లి నారాయణరావు ఆదినారాయణ చక్క శ్యామ్ సుందర్ రెడ్డి తేజ రత్నం కనితి గౌరీ ఎలాశెట్టి దేవి కోసెట్టిదేవి కర్రి దానయ్యమ్మ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమెరికాలో హైదరాబాద్ విద్యార్థి అదృశ్యం

### కిడ్నాప్ చేశామంటూ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్



హైదరాబాద్‌కు చెందిన 25 ఏళ్ల విద్యార్థి అమెరికాలో మార్చి 7వ తేదీ నుంచి కనిపించ కుండా పోయాడు. అయితే కిడ్నాపర్ల నుంచి తమకు ఫోన్ కాల్ వచ్చిందని హైదరాబాద్‌లోని సదరు విద్యార్థి కుటుంబ సభ్యులు చెబుతున్నారు. భాగ్యనగరానికి చెందిన అబ్దుల్ క్లీవ్‌ల్యాండ్స్‌లో ఐటీలో మాస్టర్ డిగ్రీ చదువుతున్నాడు. అయితే అతను మార్చి 7 నుంచి కనిపించడం లేదు. దీంతో 8వ తేదీన అమెరికాలోని అబ్దుల్ బంధువులు, సన్నిహితులు క్లీవ్‌ల్యాండ్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని కోసం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు.

తన కొడుకు మిస్ అయిన వారం తర్వాత గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్ వచ్చిందని అహ్మద్ తండ్రి సలీమ్ తెలిపారు. తాము అబ్దుల్‌ను కిడ్నాప్ చేశామని, అతనిని సురక్షితంగా వదిలిపెట్టాలంటే తమకు 1,200 డాలర్లు ఇవ్వాలని ఆ ముఠా డిమాండ్ చేసినట్లు చెప్పారు. తాము అడిగిన మొత్తం ఇవ్వకుంటే అబ్దుల్ కిడ్నీని అమ్మేస్తామని హెచ్చరించారని వాపోయారు.

అబ్దుల్‌ను గుర్తించడంలో సహాయం కోరుతూ అతని కుటుంబం మార్చి 18న షికాగోలోని భారత కాన్సులేట్‌ను సంప్రదించింది. ప్రస్తుతం క్లీవ్‌ల్యాండ్ పోలీసులు అబ్దుల్ మిస్సింగ్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. అబ్దుల్ తల్లి ఇండియా టుడే టీవీతో మాట్లాడుతూ... మార్చి 7న చివరిసారి తన కొడుకుతో మాట్లాడానని, ఆ తర్వాత నుంచి ఎలాంటి ఫోన్ కాల్ లేదన్నారు. తన కొడుకు ఎక్కడున్నాడో పోలీసులు దర్యాప్తు చేయాలని, ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



**విజయనగరం:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా నియమావళిని పాటించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన అనుమతులను తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్‌లో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులు ఉండవని, వాటి కోసం వచ్చే ధరఖాస్తులను పరిశీలించడం జరగదని చెప్పారు. జాబితాలో కొత్తగా పేర్లు చేర్చడానికి, ఒక చోట నుంచి మరో చోటకి ఓటు బదిలీకి మాత్రం అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమా వళిని ఖచ్చితంగా అమలు చేయడానికి అన్నిరకాల చర్యలూ తీసుకున్నామని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 15వేల పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించామని, విగ్రహాలకు ముసుగులు వేశామని తెలిపారు. కొత్తగా ఫ్లెక్సీలు, హోర్డింగులు, బ్యానర్లు పెట్టాలన్నా, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించాలన్నా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రయివేటు వ్యక్తుల ఇళ్లపై మూడు జెండాలు వరకు పెట్టుకొనే అవకాశం ఉందన్నారు. ఇళ్లలో స్టిక్కర్లు అంటించాలన్నా, పాంప్లెట్లు పంచాలన్నా, ఆయా ఇళ్ల యజమానుల నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ, పంచాయితీల అనుమతి పొందిన హోర్డింగులను రాజకీయ పార్టీల ప్రచారానికి కేటాయించడం జరుగుతుందని చెప్పారు.

ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, రేడియో, షోషల్ మీడియా, బల్క్ ఎస్ఎంఎస్, డిజిటల్ బోర్డుల్లో ప్రకటనలు ఇవ్వాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఆటోలు, బస్సులు తదితర ప్రజా రవాణా వాహనాల్లో కూడా అనుమతి లేకుండా రాజకీయ పార్టీల స్టిక్కర్లు, బ్యానర్లు పెట్టకూడదని స్పష్టం చేశారు. పేపర్లలో ప్రకటనలు ఇవ్వడానికి ముందస్తు అనుమతి అక్కరలేదని, పెయిడ్ న్యూస్‌ను అభ్యర్థుల ఖాతాలో ఖర్చుగా రాయడం జరుగుతుందని వివరించారు. మైకులు, ప్రచార వాహనాలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, అభ్యర్థుల ప్రచారానికి ముందస్తు అనుమతిని వివిధ స్థాయిల్లో తీసుకోవాలని చెప్పారు. సింగిల్ విండో విధానంలో, ఆర్ఓల ద్వారా అన్ని రకాల అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. వీలైనంత వరకు సువిధ యాప్ ద్వారా అనుమతులకు ధరఖాస్తు చేయాలని కోరారు. ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులు కొనసాగుతాయని, కొత్తగా పనులు మంజూరు చేయడం జరగదని అన్నారు. ఉపాధిహామీ కన్వర్జెన్స్ పనులు జరగవని, కూలీ పనులు మాత్రం కొనసాగిస్తామనీ చెప్పారు. నిబంధనల ప్రకారం వాహనాల ర్యాలీలో ప్రతీ పది వాహనాలకు కొంత ఖాళీ ఉండాలని చెప్పారు. సభలకు భారీ వేదికలు నిర్మించినా, బారికేడ్లు ఏర్పాటు చేసినా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఫేక్ వార్తలు, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసినా చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఎంసిసి నిబంధనావళిని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్, నోడల్ అధికారి అరుణశ్రీ, అభ్యర్థుల వ్యయ నిబంధనలను నోడల్ అధికారి అరుణకుమారి వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వెంకట త్రివినాగ్, ఆర్ఓలు, తాశిల్దార్లు, డిటిలు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రభాకర్, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, శ్రీనివాసరెడ్డి, నర్సింహారావు, రమేష్‌కుమార్, దయానంద్, సోములు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో వైభవంగా సాయి సంతోషి మాత 32వ ఆలయ వార్షికోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు విశాఖపట్నం గాజువాక నియోజకవర్గం 87వ వార్డు వడ్లపూడి కాశి పాలెంలో సాయి సంతోషి మాత 32వ ఆలయ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణికుమారి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు పరిసర ప్రాంత ప్రజలు భారీగా తరలివచ్చారు. మరోవైపు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పేడాడ. నరసింగరావు, దేవన్ రెడ్డి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు, సనపల కొండల రావు, ప్రగడ వేణు బాబు, ముద్దపు దామోదర్ రావు, బుద్ధ గోవిందా, ప్రగడ శ్రీనివాస రావు, సూర్యనారాయణ, పి.నర్సునాయుడు, B.దామోదర్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్ష కేంద్రాల బందోబస్తు పర్యవేక్షించిన జిల్లా అదనపు ఎస్పీ విజయ భాస్కర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బుధవారం వ్రాత పరీక్ష జరుగుతున్న , తుంపాల హై స్కూల్, జీవీఎంసీ హై స్కూల్ , గవరపాలెంపరీక్షా కేంద్రాలను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల పై ఫిర్యాదులు స్వీకరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రం లో జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి విశాఖ పట్నం తూర్పు అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఎన్ని కల ప్రవర్తనా నియ మావళి ఉల్లంఘనల పై ఫిర్యాదులు స్వీకరించబడునని విశాఖ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం నోడల్ ఆఫీసర్ (ఎం.సి.సి) మరియు జోన్-3 జోనల్ కమిషనర్ జె. విజయలక్ష్మి బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

విశాఖపట్నం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గమునకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై జోన్ 3 కార్యాలయంలో ప్రత్యేకించి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేయడమైనదని, సంబంధిత ఫిర్యాదుల కొరకు 0891-2746314 నెంబర్ కు ఫోన్ చేయవచ్చునని, ఈ కాల్ సెంటర్ నందు 24 గంటలు ఫిర్యాదులు స్వీకరించబడునని ఆమె తెలిపారు.

## ప్రశాంతంగా 10 పరీక్షలు 960మంది హాజరు

### మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో పలు పాఠశాలల్లో పదవతరగతి పరీక్షలు బుధవారం మూడవరోజు ప్రశాంతంగా జరిగినట్లు ఎమ్.ఈ.వో. కె.నరేష్ తెలిపారు. మండలంలో 991మంది హాజరుకావాల్సి ఉండగా 961 మంది పరీక్షకు హిజరయ్యారని 31 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక గురు స్కూల్ లో ఛీఫ్ రామప్రతాపరావు ఆధ్వర్యంలో ఇంగ్లీషు పరీక్ష కు197మందికి గాను 195 మంది హాజరయ్యారని,స్థానిక గురుకుల పాఠశాల లో ఛీఫ్ కె.ఎస్.ఆర్.కుమారి ఆధ్వర్యంలో 237కి గాను 231 మంది,బాలురు ఉన్నతపాఠశాలలో100 మందికి గాను 90 మంది,వేంపాడు హైస్కూలు లో ఛీఫ్ సత్తిబాబు ఆధ్వర్యంలో214కి గాను 208,గొడిచర్ల హైస్కూలు కేంద్రంలో 243 కి గాను 236 మంది హాజరయ్యరని మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ పేర్కొన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా అన్ని కేంద్రాలలో ఇన్విజిలేటర్లు కు జంబ్లింగ్ పద్ధతి అమలుచేయడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు

# నూకాలమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ





**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని శేషుకొండ కాలనీలో గత సంవత్సరం హిజ్రాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గల నూకాలమ్మ వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం విగ్రహ దాత విజయ నగరానికి చెందిన కొండబాబు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహామంగళహారతి ఇచ్చి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ పూజ కార్యక్రమానికి సంఘ పెద్దలు కొండబాబు, భారతమ్మలతో పాటుగా సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం నుంచి అమ్మావారి సారెను కాలనీ మొత్తం ఊరేగింపుగా ఊరేగించి,కోలాటాలు, నృత్యాలు ప్రదర్శించారు.మంగళవారం నాడు ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

యలమంచిలి హిజ్రా సంఘ అధ్యక్షురాలు శ్రావణి మాట్లాడుతూ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించినప్పటి నుంచి నేటి వరకు కూడా తమను చల్లగా చూసుకుంటూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా మారారని అన్నారు.ఈ వార్షికోత్సవంలో సంఘ సభ్యులు సి.హెచ్.రూప, సుప్రియ,సవిత,వర, అమృత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదులకు సి విజిల్ యాప్



**విజయనగరం:** ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదుల కోసం పబ్లిక్ యాప్ సి విజిల్ ద్వారా స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. అదే విధంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో రెండు ల్యాండ్ లైన్ నెంబర్లను ఏర్పాటు చేసి సిబ్బందిని 24/7 ఫోన్ వద్ద అందుబాటు లో ఉంచడం జరిగిందని తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో కలెక్టర్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి విజిల్ యాప్ లో మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులను పంపవచ్చని తెలిపారు. పార్టీలకు చెందిన వారు మద్యం, నగదు, బహుమతులు వంటివి పంపిణీ చేసినా లైవ్ ఫోటో లు, వీడియో ల ద్వారా ఈ యాప్ నందు పంపాలని తెలిపారు. ఈ యాప్ లో పెట్టిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దీనితో పాటు 1950 కాల్ సెంటర్ నెంబర్ కు కూడా ఫిర్యాదులను చేయవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ లో రెండు ల్యాండ్ లైన్ నంబర్ లను ఏర్పాటు చేసామని, 08922 -797120 , 09822-797124 నెంబర్లకు కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులను , ఎన్నికల సమాచారం కోసం ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

ప్రింట్ మీడియా లో వచ్చే పొలిటికల్ వార్తలను ప్రెస్ కౌన్సిల్ నిబంధనలకు లోబడి ఉండాలని స్పష్టం చేసారు. ఎలక్ట్రానిక్ మీడియా లో , సోషల్ మీడియా లో పొలిటికల్ ప్రకటనల కోసం వచ్చే వీడియో లకు, ఆడియోలకుఎం సి ఎం సి ప్రీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అందుకోసం 48 గంటల ముందే ఎం సి ఎం సి కమిటీ కి దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పక్షపాత రహితంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని, మీడియా , ప్రజలు సహకరించాలని కోరారు. మీడియా సమావేశం లో సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డి. ఐ.పి.ఆర్.ఓ డి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసురావు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తిరుమల తిరుపతి లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి నీ భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు తిరుమల తిరుపతి దేవస్థానం వారు అవంతికి స్వాగతం పలికి ప్రసాదాలు అందజేశారు అనంతరం వేద పండితులు మంత్రోచ్ఛారణ మధ్య పూజ లో పాల్గొని కుటుంబ సమేతంగా స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

## పరవాడలో ఈనెల 24న జిల్లాస్థాయి కోలాటం పోటీలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా ఈనెల 24న జిల్లాస్థాయి కోలాటం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ఒక ప్రకటనల తెలిపారు. మొదటి బహుమతిగా 15వేలు,12వేలు, 9వేలు, 6వేలు,3వేలు జ్ఞాపికను కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.

# ప్రేమ శాస్త్రం




తొలిసారి ప్రేమికులు ఎదురు పడినప్పుడు మాటలు తడబడతాయి. కాళ్లు చేతులూ చల్లబడతాయి. చూపులు నేల తాకుతాయి. గుండె దడదడమంటుంది. ఏం మాట్లాడాలో, ఎలా మొదలు పెట్టాలో తెలియక అర్థం కాని, అసంబద్ధ పదాలేవో నోటి నుండి వెలువడతాయి. ఇదేం కొత్త కాదు. శతాబ్దాలుగా ఎంతోమంది ప్రేమికులు అనుభవించిన, అనుభవిస్తున్న విచిత్ర పరిస్థితి. ఇంతకీ ప్రేమ ఎక్కడి నుంచి పుడుతుంది? అందరూ అనుకునేది గుండెలోంచి పుట్టుకొస్తుందని. నిజానికిదంతా మెదడు మాయ. ప్రేమ భావనలతో శరీరం మొత్తాన్ని ఉడికించి, ఉరికించేది ఇదే.

**మూడు భాగాలు:** ప్రేమ మీద శాస్త్రవేత్తలు చాలా పరిశోధనలే చేశారు. రకరకాల విశ్లేషణలు, వాదనల అనంతరం కొందరు పరిశోధకులు దీన్ని మూడు విభాగాలుగా వర్గీకరించారు. 1. శృంగార వాంఛ 2. ఆకర్షణ. 3. అనుబంధం. ఇవన్నీ ఒకదాంతో మరోటి ముడిపడి ఉన్నప్పటికీ ఒక్కోదానికీ మెదడులో విడుదలయ్యే వేర్వేరు హార్మోన్లు కారణం అవుతుండటం విచిత్రం.

**శృంగార వాంఛ:** దీనికి మూలం లైంగిక తృప్తిని పొందాలనే కోరిక. ఇది పునరుత్పత్తి కోసం పరిణామక్రమంలో భాగంగా జీవులన్నింటికీ అబ్బుతూ వచ్చింది. పునరుత్పత్తి ద్వారానే ప్రాణులు తమ జన్యువులను తర్వాతి తరానికి అందిస్తాయి. శృంగార వాంఛ కలగటంలో మెదడులోని హైపోథలమస్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది వృషణాలు, అండాశయాల్లోంచి టెస్టోస్టిరాన్, ఈస్ట్రోజన్ అనే సెక్స్ హార్మోన్లు విడుదలయ్యేలా ప్రేరేపిస్తుంది. వీటిని మగ, ఆడ హార్మోన్లుగా విభజిస్తుంటారు గానీ ఆడవారు, మగవారు.. ఇద్దరి మీదా ఇవి ప్రభావం చూపుతాయి. టెస్టోస్టిరాన్ అందరిలోనూ శృంగారాసక్తిని పెంచుతుంది. ఈ విషయంలో ఈస్ట్రోజన్ ప్రభావం తక్కువే అయినా ఈస్ట్రోజన్ మోతాదులు పెరిగిపోయే ఫలదీకరణ సమయంలోనే కొందరు మహిళలు ఎక్కువ శృంగారాసక్తిని ప్రదర్శిస్తుంటారు.

**ఆకర్షణ:** మెదడులో 'ప్రతిఫల' ప్రవర్తనను నియంత్రించే మార్గాలు ఆకర్షణకు దోహదం చేస్తాయి. సంబంధాలు, అనుబంధాలు ఏర్పడిన కొత్తలో చాలా ఉత్సుకతగా ఉండటం.. క్రమంగా తగ్గుతూ రావటానికి కొంతవరకు ఇదే కారణం. ప్రతిఫల ప్రవర్తనలో డొపమిన్ పాత్ర కీలకం. సంతోషం కలిగించే పనులు చేస్తున్నప్పుడు మెదడులోని హైపోథలమస్ నుంచి ఇది విడుదలవుతుంది. హాయి భావనను మరింత పెంచుతూ మరింత ఎక్కువగా ఆయా పనులు చేసేలా పురికొల్పుతుంది. ఆత్మీయులతో సన్నిహితంగా ఉండటం, శృంగారం వంటివీ వీటి కోవలోకే వస్తాయి. ఆకర్షణ ఏర్పడినప్పుడు డొపమిన్‌తో పాటు దీనికి సంబంధించిన నార్ఎపినెఫ్రిన్ హార్మోన్ కూడా విడుదలవుతుంది. ఇవి ఉత్సాహం, ఉల్లాసం కలగటానికే కాదు.. ఆకలి, నిద్ర తగ్గేలా చేస్తాయి కూడా. ప్రేమలో పడినప్పుడు ఎక్కడలేని హుషారు కలగటం.. ఆకలి, నిద్ర తెలియకపోవటం వంటివన్నీ వీటి మహత్తులే. ఇవి నిరంతరం ప్రేమికులతో గడిపేలా చేస్తాయి. పాత స్కూలు వంటి మామూలు ఫొటోలను చూసినప్పటితో పోలిస్తే బాగా ఆకర్షించినవారి ఫొటోలను చూసినప్పుడు మెదడులోని ప్రతిఫల భాగం అత్యధికంగా ఉత్తేజితం అవుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**అనుబంధం:** సంబంధాలు దీర్ఘకాలం కొనసాగటంలో అనుబంధం చాలా ముఖ్యం. శృంగార వాంఛ, ఆకర్షణ చాలావరకు ప్రేమతోనే ముడిపడి ఉంటాయి గానీ అనుబంధమనేది స్నేహాలుజాఅనుబంధానికి ముందరి ఘటనలు కావటం విశేషం. శృంగార వాంఛ, ఆకర్షణ, అనుబంధం అన్నీ ప్రేమతో ముడిపడినవే అయినా వీటి కోసం మెదడులో వేర్వేరు హార్మోన్లు పని చేస్తుండటం గమనార్హం.

ప్రేమలో పడటానికి ఏదో ఒక కారణాన్ని చెప్పమంటే కుదిరేది కాదని దీన్ని బట్టి అర్థమవుతుంది. మనమెలా భావిస్తున్నామనే విషయాన్ని తెలుసుకోవటానికి మెదడులో ఇదమిత్థమైన ప్రేమ భాగమేంటనేది తెలియదు. ఏదైనా గానీ నచ్చినవారిని చూసినప్పుడు శరీరం టెస్టోస్టిరాన్, ఈస్ట్రోజన్ హార్మోన్లను పెద్దఎత్తున విడుదల చేస్తుంది. ఇది మోహాన్ని కలిగిస్తుంది. అనంతరం మెదడు డొపమిన్ మోతాదులను పెంచుతుంది. ఫలితంగా ఆనందం, హాయి భావనలు కలుగుతాయి. ఇక నార్ఎపినెఫ్రినేమో గుండె వేగం పెరిగేలా చేస్తుంది. కుదురుగా ఉండలేకపోవటం, ఆకలి కలగకపోవటం దీని మహిమలే. ఇవన్నీ ఆకర్షణను సూచించే చిహ్నాలే. ప్రేమ ముదురుతున్న కొద్దీ మెదడు ఆక్సిటోసిన్ హార్మోన్‌ను ఉరకలెత్తిస్తుంది. దీంతో శారీరక సాన్నిహిత్యం వృద్ధి చెందుతుంది. ఇక వాసోప్రెసిన్ మూలంగా భాగస్వామిని కాపాడుకోవాలనుకునే కోరిక కలుగుతుంది. ఆత్మీయ, అనుబంధ భావాలు కలుగుతాయి. మొత్తంగా ఇదో రసాయన సమ్మేళనాల మహత్తు. జీవితాలను పెనవేస్తున్న గమ్మత్తు.

**జ్ఞానేంద్రియాల తోడు:** ప్రేమ పుట్టటం, కొనసాగటంలో ఏదో ఒక 'సూత్రం' దాగుందనేది ఖాయం. ఇందుకు హార్మోన్లు పురికొల్పుతుండొచ్చు. అయితే మెదడు ఒక్కటే కాదు.. జ్ఞానేంద్రియాలూ కీలక పాత్ర పోషిస్తాయి. వీటి నుంచి అందే సమాచారమే మెదడును ఉత్తేజితం చేస్తుంది మరి. కాబట్టి ప్రేమ మూలాలను తెలుసుకోవాలంటే వీటి ప్రభావాలనూ అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

**చూపు:** తమకు అందంగా అనిపించినవారిని చూసినప్పుడు మెదడు మోహాన్ని పుట్టిస్తుంది. ఆడవాళ్ల కన్నా మగవారు దృశ్య ప్రేరేపణకు బాగా గురవుతారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ సమయంలో ఆడ, మగ ఇద్దరిలోనూ టెస్టోస్టిరాన్ మోతాదుల గణనీయంగా పెరుగుతాయి. సెరటోనిన్ స్థాయులు పడిపోతాయి. ఇది పదే పదే వారి గురించే ఆలోచించేలా చేస్తుంది. చుట్టుపక్కల వాళ్లు ఏమనుకుంటారోననే విషయాన్ని తెలియజేసే, ప్రతికూల భావనలను నియంత్రించే మెదడు భాగాలను పనిచేయకుండా నిలువరిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక విధమైన వ్యామోహ స్థితిలోకి వెళ్తారు. ప్రేమించినవారిని తదేకంగా చూస్తూనే ఉంటారు.

**వాసన:** జంతువులతో పోలిస్తే వాసన విషయంలో మనం దిగదుడుపే. అలాగని ప్రేమ విషయంలో దీని ప్రభావాన్ని కొట్టిపారేయలేం. తగిన భాగస్వామిలో రసాయన సంకేతాలను (ఫెరమోన్స్) గుర్తించటానికి మనుషులు ముక్కు మీద ఆధారపడుతున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఫెరమోన్స్ మెదడుకు అస్పష్ట సమాచారాన్ని అందజేస్తాయి. అప్పుడు మెదడు ఇతర జ్ఞానేంద్రియాల నుంచి వచ్చే సమాచారంతో విశ్లేషిస్తుంది. ఇలా ఎదుటి వ్యక్తికి తమ మీద ప్రేమ ఉందో లేదో తెలుసుకోవటానికి మనకు తోడ్పడుతుంది. మనల్ని ఆకర్షించినవారి నుంచి వెలువడే వాసనలు నచ్చినప్పుడు, బాగా అనిపించినప్పుడు శరీరంలోని డొపమిన్ వ్యవస్థ దాన్ని గుర్తుంచుకుంటుంది. హాయి, ఆనందం కలిగిస్తూ మళ్లీ మళ్లీ వాసన ఆఘ్రాణించేలా పురికొల్పుతుంది.

**రుచి:** ప్రతి ఒక్కరూ శ్వాస ద్వారా తమదైన రుచిని వెలువరిస్తుంటారు. ఇందులో తీపి రుచి ప్రధానంగా పాలు పంచుకుంటుంది. ఎందుకంటే మనం అనాది నుంచీ సహజంగానే చేదు, పుల్లటి రుచుల కన్నా తీపి, ఉప్పు రుచులను ఎక్కువగా ఇష్టపడుతూ వస్తున్నాం. తీపి రుచిని ఆస్వాదించేవారి మధ్య సంబంధాలూ ఏర్పడుతుండటం గమనార్హం. కొందరు దీంతోనే ప్రేమ భావనలతో ముడిపడుతుంటారు. మిఠాయిలు, చాక్లెట్లు, తీపి పానీయాలు తీసుకున్న తర్వాత ఇష్టమైనవారి ఫొటోను చూపించినప్పుడు వారితో మరింత సన్నిహితంగా ఉండాలని భావిస్తున్నట్టు కొన్ని అధ్యయనాలూ చెబుతున్నాయి. తీపి పదార్థాలు తిన్నప్పుడు మెదడులో హాయిని కలిగించే భాగం డొపమిన్‌ను పెద్దఎత్తున విడుదల చేస్తుంది. వాటిని మళ్లీ మళ్లీ తినేలా ఉసిగొల్పుతుంది. ఇది ప్రేమకూ వర్తిస్తుంది. అంటే తీపి రుచిని ఇష్టపడేవారితో సన్నిహితంగా ఉండేలా చేస్తుందన్నమాట. నచ్చినవారికి కొందరు మిఠాయిలు, చాక్లెట్లు ఇస్తుంటారు. ప్రేమలో పడేయటానికి ఇదీ ఒక కారణం కావొచ్చు. మనదగ్గర శోభనం రోజున మిఠాయిలు, పాలు, పండ్లు వంటివి దంపతులకు ఇవ్వటం చూస్తూనే ఉంటాం.

**స్పర్శ:** చేతులను తాకటం, సున్నితంగా ముద్దు పెట్టుకోవటం వంటి మామూలు స్పర్శతోనూ ఆక్సిటోసిన్ విడుదలవుతుంది. ఇది శారీరక ఆకర్షణకు దారితీస్తుంది. అదే సమయంలో డొపమిన్ గాఢమైన సంతోష భావనలను కలిగిస్తుంది. ఇది వ్యతిరేకంగానూ పనిచేయొచ్చు. ఇతరులను తాకటం మంచిదికాదని, ప్రమాదకరమని ఇతర జ్ఞానేంద్రియాల నుంచి సమాచారం అందితే దగ్గరికి రావటానికే భయపడొచ్చు.

**వినికిడి:** ప్రేమ భావనలు ఉత్తేజితం చేయటంలో చెవులు కీలక పాత్ర పోషిస్తాయి. గుసగుసలు, ముద్దు ముద్దు మాటలు, కిలకిల నవ్వులు మనల్ని ఎంతగా ఆకర్షిస్తాయో కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ప్రేమికులు ఫోన్లలో గంటల తరబడి మాట్లాడుకోవటం చూస్తూనే ఉంటాం. సంగీతం కూడా తక్కువేమీ కాదు. ఎవరైనా ఇద్దరు పాటలను షేర్ చేసుకున్నారంటే పరస్పరం సానుకూలంగా స్పందిస్తున్నారనే అనుకోవచ్చు. వీటి ద్వారా తమ ఇష్టాలను, భావాలను పంచుకుంటున్నారనే అర్థం. ఇవి భాగస్వామి మెదడులో ఆయా భావాలు నిక్షిప్తమమయ్యేలా చేస్తాయనీ ఆశిస్తుంటారు.

**బాధామయం కూడా:** ప్రేమ తీయగానే ఉంటుంది. హార్మోన్లు విడుదలవటం, హాయి భావన కలగటం, ప్రతిఫలం అందటం, ఆత్మీయులతో సన్నిహిత సంబంధం కొనసాగించటం వంటివన్నీ సరే. కథ వీటితోనే ముగియటం లేదు. ప్రేమ భగ్నమైతే బాధ, నిరాశ, నిస్పృహలనూ కలిగిస్తుంది. కొన్నిసార్లు అనుచిత ప్రవర్తనకు, వ్యసనాలకూ దారితీయొచ్చు. ప్రేమలో అసూయ, అనుచిత ప్రవర్తన, అసంబద్ధత, ప్రతికూల భావనలు, మూడ్ మారిపోవటం వంటి వాటిని కొట్టిపారేయలేం. వీటికి కూడా ప్రేమ కలగటానికి దోహదం చేసే హార్మోన్లే కారణం కావటం విచిత్రం. ఉదాహరణకు- డొపమిన్ మంచి, చెడు రెండింటినీ నియంత్రిస్తుంది. వ్యసనాల విషయంలోనూ ఇదే ప్రబలంగా పనిచేస్తుంది. ఆకర్షణలో పడినప్పుడు మెదడులో ఉత్తేజితమైన భాగాలు కొకైన్ వంటి మత్తు పదార్థాలు తీసుకున్నప్పుడు, మిఠాయిలు తింటున్నప్పుడు కూడా ప్రేరేపితమవుతాయి. ఉదాహరణకు కొకైన్‌ను తీసుకున్నప్పుడు అది డొపమిన్ సంకేత వ్యవస్థను మరింత ఎక్కువ సేపు ప్రభావితం చేస్తుంది. తాత్కాలికంగా చాలా ఎక్కువగా ఉల్లాసంగా ఉన్నామనే భావన కలిగిస్తుంది. కొకైన్ ప్రభావం తగ్గగానే నిరుత్సాహం ఆవరించేస్తుంది. మళ్లీ తీసుకునేలా చేస్తుంది. క్రమంగా వ్యసనంగా మారుతుంది. ఆకర్షణ కూడా ఇలాంటిదే. భాగస్వాముల మీద భాగోద్వేగాలతో ఆధారపడినప్పుడు మెదడులో ఉత్తేజితమయ్యే భాగాలే భౌతిక వస్తువులు, పదార్థాల వ్యసనాలకు లోనైనప్పుడూ ప్రేరేపితమవుతాయి. వ్యసనాలకు లోనైనవారు ఆయా పదార్థాలు దొరక్కపోతే ఎంతకైనా తెగిస్తుంటారు కదా. ప్రేమ వ్యవహారాల్లోనూ ఇలాంటి అనుచిత ధోరణులను కనిపిస్తుంటాయి. దీనికి కారణం డొపమిన్ శ్రుతిమించటం. ఆక్సిటోసిన్ కూడా మితిమీరితే తమ చుట్టుపక్కల పరిస్థితులను పట్టించుకోలేని విధంగా తయారుచేస్తుంది. నిర్లక్ష్యంగా ప్రవర్తించేలా చేస్తుంది.

కామాతురాణం న లజ్జ, న భయం అంటారు కదా. దీనికీ మెదడులోని యంత్రాంగాలే కారణం. మన మెదడులో విమర్శనాత్మ ఆలోచనలు, స్వీయ అవగాహన, సహేతుక ప్రవర్తన వంటి వాటిని నియంత్రించే భాగాలను శృంగార వాంఛ ఆపేస్తుంది. ప్రేమ గుడ్డిదంటే ఇదేనేమో. ప్రేమలో మునిగినప్పుడు చేసిన పనులకు కొందరు ఆ తర్వాత పశ్చాత్తాపపడటం చూస్తూనే ఉంటాం.

# క్రమ శిక్షణకు మారు పేరు శోభన్ బాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ సినీ హీరో దివంగత శోభన్ బాబు 16 వ వర్ధంతి కార్యక్రమం సిటీ వైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జరిగింది. డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ ఎదురుగా శోభన్ బాబు విగ్రహం వద్ద బుధవారం మహా అన్న దానం కార్యక్రమం జరిగింది. మేయర్ హరి వెంకట కుమారి , సింహాచలం దేవస్థానం ధర్మ కర్త ల మండలి సభ్యుడు, సిటీ వైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ గౌరవ సలహాదారు గంట్ల శ్రీను బాబు ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

అనంతరం వారు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ, శోభన్ బాబు ఫ్యామిలీ చిత్రాల నటుడు, అన్ని రకాల పాత్రలు పోషించారు అని గుర్తు చేశారు. ఆయన క్రమ శిక్షణకు మారు పేరు. సినిమాల ద్వారా వచ్చిన డబ్బులు రియల్ ఎస్టేట్ లో పెట్టు బడులు పెట్టాలి అన్న శోభన్ బాబు సూచన తో నటులు చంద్ర మోహన్, మురళి మోహన్, జయ సుధ వంటి వారు ఆర్థికంగా స్థిర పడ్డారు అని గుర్తు చేశారు.

శ్రీను బాబు మాట్లాడుతూ, ఆంధ్రుల అందాల నటుడు శోభన్ బాబు కి దేశ విదేశాల్లో అభిమానులు వున్నారు. వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులకు స్ఫూర్తి గా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ గత డిసెంబర్ లో జరిగిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఎం నలుమూలల నుంచి అభిమానులు తరలి వచ్చారు అని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో సిటీ వైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ గౌరవఅధ్యక్షుడు మువ్వల పోలా రావు , అధ్యక్షుడు కోడూరి కనక రాజు, కార్య దర్శి నాగ రాజు, కార్య నిర్వాహక కార్య దర్శి కే.శోభన్ బాబు, సంఘం సీనియర్ సభ్యుడు దళ పల్లా ప్రసాద్, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో ఘనంగా ప్రపంచ నోటి ఆరోగ్య సంరక్షణ దినోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ నోటి ఆరోగ్య సంరక్షణ దినోత్సవం సందర్భంగా కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో దంత వైద్య విభాగంలో బుధవారం చిన్న పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించారు.దంత వైద్య విభాగ అధిపతి డా. త్రివేణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.చిన్న పిల్లలకు దంత పరీక్షలు చేసి, దంత సమస్యలు రాకుండా నీటి వినియోగంలో భాగంగా ఫ్లోరైడ్ అప్లికేషన్ మరియు బ్రష్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. పెద్దలకు "వెల్ స్కోప్ " అన్ పరికరం ద్వారా నోటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు నోటి క్యాన్సర్ రాకుండే తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.నోటి సంరక్షణ అంశాలు గురించి తగు సూచనలు ఇస్తారు.బుధవారం నుండి నెల రోజుల పాటు నోటి కాన్సర్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ అశోక్ కుమార్ డా. వినోద్ కుమార్, లావణ్య, డా సంధ్యారాణి, డాక్టర్ సుకుమార్ పాల్గొన్నారు.

# 18 కోట్లతో 84వ వార్డులో అభివృద్ధి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ 84 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం రింగ్ రోడ్డు శ్రీ సాయి సమావేశ మందిరం లో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు 84 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నీలబాబు మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలతో కార్పొరేటర్ గా నా భార్య చినతల్లిని గెలిపించి నేటికీ మూడు సంవత్సరాలు కావస్తుందన, సుమారుగా 18 కోట్ల రూపాయలతో వివిధ ప్రాంతాలలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు, అధికారం లేకపోయినప్పటికీ అధికారులు సహాయ సహకారాలతో నిధులు మంజూరు అయ్యాయని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పొత్తులో భాగంగా బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల రామకృష్ణ ని గెలిపించాలని కోరారు, ఈ సందర్భంగా 84 వ వార్డు సీనియర్ కార్యకర్తలు పలువురు, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎప్పటినుండో సేవలందిస్తున్న కార్యకర్తలను గుర్తించి తగున్యాయం చేయాలని కోరారు, ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, సిరసపల్లి సన్యాసిరావు, సాలాపు మోహన్, కసిరెడ్డి సత్యనారాయణ, బోడి వెంకట్రావు, కుప్పిలి జగన్మోహన్రావు కోట్ని రాంబాబు,తల్లారి లక్ష్మి ప్రసాద్, కోట్ని రామకృష్ణ కొణతాల రత్నకుమారి, శిరసపల్లి సత్తిబాబు. పెనుమత్స సాయిరాజు, పిల్లా తారకేశ్, రేబాక ఈశ్వరఅప్పారావు, శ్రీకాకుళం గణపతి భత్తుల శ్రీనివాసరావు, మామిడి రాధాకృష్ణ కాండ్రేగుల జగదీష్ కర్రి కృష్ణ మింద్రాన శ్రీనివాసరావు రేపాక లోవరాజు విలీన గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కోడ్ ఉన్న వాటర్ ట్యాంకుకు పార్టీ రంగులు



**ఆనందపురం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం వెల్లంకి గ్రామ పంచాయతీల్లో ఎన్టీఆర్ కాలనీలో వాటర్ ట్యాంక్ మీద,వేసిన పార్టీ రంగులు ను ఇంత వరకు మార్చలేదు, అని విశాఖపట్నం జిల్లా బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట వరప్రసాదరావు పట్నాయక్ తెలిపారు అప్పట్లో మాజీ ఎంపీ కంభంపాటి హరిబాబు నిధుల నుండి మంజూరైన ఈ వాటర్ ట్యాంక్, కు వైఎస్సార్ సీపీ పార్టీ రంగులు వేసిన, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, రంగులు మార్చని , అధికారులకు తెలిపినను స్పందన లేదని తక్షణమే వెల్లంకి గ్రామపంచాయతీలో వాటర్ ట్యాంకు కు వైఎస్సార్ సీపీ వేసిన రంగులు మార్చవలసిందిగా కోరుచున్నామని లేనిపక్షంలో ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలపై ట్రామా అవేర్నెస్ పై అవగాహనా సదస్సు నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు

**శ్రీకాకుళం (విశాఖ సమాచారమ్):** బుధవారం మెడకవర్ హాస్పిటల్స్ వైద్యులు ట్రానూ అవేర్నెస్ పై ఒక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమలలో ముఖ్య అతిథిగా హాజరైన సర్కిల్ ఇన్స్పెక్టర్ అవతారం మాట్లాడుతూ గ్రామా అవేర్ న్రస్ యొక్క ప్రాముఖ్యతపై లోతైన సందేశాన్ని అందించారు. సాధారణంగా కాయం అనేది కాలిన గాయాలు, పడిపోవడం, రోడ్డు ప్రమాణాలు ప్రకృతి వైపరీత్యాలు మొదలైన వివిధ మూలాల ద్వారా శరీరానికి కలిగి శారీరక గాయం మొదలైనవి ప్రపంచవ్యాప్తంగా గాయానికి మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణనష్టాన్ని ఎలా నివారించాలనే దానిపై అవగాహన కలిగించడం దీని ప్రధాన ఉద్దేశం. భారతదేశంలో రోడ్డు ప్రమాణాల్లో మరణించేవారి సంఖ: పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. మితిమీరిన వేగం, హెల్మెట్ లేకపోవడం వంటి పలు కారణాలతో చాలా మంది రోడ్డు ప్రమాణాల్లో అర్ధాంతరంగా ప్రాణాలు వదులుతున్నారు అని అన్నారు.

సీనియర్ సన్ డ్యాగ్ మురళీధర్ రావు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో కడ్డు ప్రమాణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా నింబందిత అధికారులు ఎప్పటికప్పుడు మద్ధతకు సంబంధించిన సూచనలు, జ్ఞాగ్రతలు చె వాహనదారులో అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ రోడ్డు ప్రమాదాలు ఏమాత్రం తరడం లేదు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. అందుకు కారణాలు మితిమీన వేగం లాగి నడిపడం ముందు వాహనాన్ని అధిగమించెందుకు వేగంగా వెళ్లడం నిద్ర వస్తున్నా వాహనాలను నడపడం, పాదచారులు చూసుకొని నడవకపోవడం మరియు సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ముఖ్యంగా కోడ్ ప్రమాదాలు జరుగు కారం ప్రమోదాలు జరిగినప్పుడు సరైన సమయంలో స్వనిదించడం మరియు వారిని ఎంత త్వరగా హాస్పిటల్స్ చేర్చగలిగిన మనం ప్రాణతనం మరియు ఇతర పరిస్థితుల నుంచి కాపాడినవారం అవుతాం అని అన్నాను.

ఈ సందర్భంగా సీనియర్ ఆర్థోపెడిక్ అన్నెపు శివ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో సగటున ప్రతి 1000 పైగా రోడ్డు ప్రమాదాలు, 480 పైగా మరిణాలు నమోదవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ పూ హెచ్) ప్రకారం ప్రతి సంవత్సరం 30 లక్షల మందికి పైగా గాయం కారణంగా మరణిస్తున్నారు. ఇది ప్రతి ఆరు సేకన్లకు ఒక మరణం మరియు ప్రపంచవ్యాప్తంగా మొత్తం మరిణాలలో 9 శాతానికి సమానం. ఏటా భారతదేశంలో 18 లక్షల మంది గాయాల కారణంగా చనిపోతారని, మరో 2 కోట్ల మంది ఆసుపత్రుల్లో చేరుతారని చనా అని అన్నారు.

ఈ కార్యక్రమానికి మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ సి. హెచ్ సాగరక్ష ఎమర్జెన్సీ మెడికల్ హెడ్ డాక్టర్ స్న్యూ ప్రకాష్ గారు మరియు హాస్పిటల్ సిబంది పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో జంట హత్యలు



**గొల్లప్రోలు:** కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు శివారు లక్ష్మీపురం పంట పొలాల్లో బుధవారం ఉదయం జంట హత్యలు కలకలం రేపాయి. పోలీసుల కథనం ప్రకారం.. చేబ్రోలుకు చెందిన పోసిన శ్రీను(45), పెండ్యాల లోవమ్మ(35)ను అదే గ్రామానికి చెందిన లోక నాగబాబు కత్తితో నరికి విచక్షణారహితంగా హత్య చేశాడు. అనంతరం లోవమ్మ తల్లి రామలక్ష్మిపై కత్తితో దాడి చేశాడు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గత కొంతకాలంగా తనతో సహజీవనం చేస్తున్న లోవమ్మ.. ఇటీవల పోసిన శ్రీనుతో సహజీవనం చేస్తుందనే అనుమానంతో నాగబాబు ఈ హత్యలకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలిని పోలీసు ఉన్నతాధికారులు పరిశీలించారు. పోసిన శ్రీనుకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. భర్తతో విభేదాల కారణంగా లోవమ్మ ఆయనకు దూరంగా ఉంటోంది. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.





కళ్యాణ భారతి
సేవాసమితి - రి.నెం. 902/2014
చిరునామా. 5-12-138/1, మంగాపురం, హెచ్.బి. కాలనీ, మౌలాలి, హైదరాబాద్ - 500 040.
దశమ రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక
(బ్రాహ్మణులలో అన్ని వయస్సుల వారికి, అన్ని శాఖల వారికి, అన్ని వృత్తుల వారికి)
తేది. 31-03-2024, ఆదివారం, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 3.00 గం॥ల వరకు
వేదిక: వి.ఎన్.ఆర్. గార్డన్స్-2, మల్లాపూర్, నాచారం, హైదరాబాద్.


# మత్స్యకారులకు అండగా తెలుగుదేశం..!



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** మత్స్యకారులను అక్కున చేర్చుకొని వారికి అన్ని విధాలుగా అండగా ఉండేది తెలుగుదేశమేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.

బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం భీమిలి జోన్ 3 వ వార్డు మత్స్యకారుల గ్రామం తోటవీధిలో గంటా నూకరాజు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల అభివృద్ధికి, సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తుందో వివరించారు. 50 సంవత్సరాలకే ఫించన్ ఇచ్చిన ఘనత టిడిపిదేనని అన్నారు. మత్స్యకారులకు వలలు, తెప్పలు, ఫైబర్ బోట్లు, ఇంజన్లు 50 శాతం సబ్సిడీపై ఇచ్చిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. ఆయిల్ సబ్సిడీ అంటేనే మత్స్యకారులకు టక్కున గుర్తుకు వచ్చే పార్టీ తెలుగుదేశం అని అన్నారు. వేటకు సంబంధించిన పనిముట్లు గాని, మత్స్యకారుల మహిళలకు ఆర్థిక భరోసా గాని ఇలాంటివి ఎన్నో తెలుగుదేశం పార్టీ సొంతమని అన్నారు. సముద్రంలో మత్స్యకారులు ప్రమాదవశాత్తు చనిపోతే భీమా సొమ్ము కాలయాపన లేకుండా అందించడంలో టిడిపి ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఇదే కాకుండా బిసి కార్పొరేషన్ ద్వారా, మత్స్యకారుల కార్పొరేషన్ ద్వారా మత్స్యకారుల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో టిడిపి రూటే సెపరేట్ అని అన్నారు. ఇంతలా మత్స్యకారులకు అనుక్షణం తెలుగుదేశం అండగా ఉంటుందని అన్నారు. అందుకే ప్రతీసారి కూడా మత్స్యకారులు తెలుగుదేశం పార్టీ వెన్నంటి ఉంటున్నారని చెప్పారు. కానీ నేటి వైకాపా ప్రభుత్వం పుణ్యమా అని అన్ని వ్యవస్థలను నాశనం చేసి మత్స్యకారుల ఉపాధి మీద కొట్టారని చెప్పారు. అందుకే రాష్ట్రం భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి సమాయత్తం అయ్యాయని చెప్పారు. మనకు అనుక్షణం అండగా ఉండే పార్టీలకు ఓటువేసి గెలిపించాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చురకల రమణ, అర్లపాకల గురునాధరావు, నాయకులు బొడ్డు రమేష్, వాడమొదలు రాంబాబు, కారి పరదేశి, లక్ష్మణరావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.



యువత విద్యార్థుల కోసం
(మన భాష, పద్య నాటకం, పద్యం)
(dr meegada in you tube)
అ) శివ, వెంకటేశ్వర, షిరిడి సాయి స్తుతులు
జాషువా పుష్పవిలాసం, హరిశ్చంద్ర (2 భాగాలు
నక్షత్రక, శ్రీకృష్ణ
ఆదివారం- తెలుగు వారం (A.B.N)
ఆ) నా నాటకాలు, వివిధ ప్రదర్శనలు
పెద్దలు ఆనందించడం కోసం
www.meegada.in
చరవాణి : 9440189229
'కళారత్న' డా . మీగడ


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676